1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

ఆదివారం | ఆగస్టు 18, 2024 | www.navatelangana.com

యోగాను నిత్యం సాధన చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

యోగాను నిత్యం సాధన చేస్తూనే ఇతరుకు అందించాలని యోగాసన స్పోర్ట్స్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. ఆదిలాబాద్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగాసన మీట్‌ను పతాంజలి యోగా భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రాచిన కాల యోగాకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గుర్తింపు తీసుకురావడంతో ప్రపంచ దేశాలు కూడా నిత్యం యోగా చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నేర్చుకుంటూనే దీన్ని ఇతరులకు అందించేలా కృషి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన వారికి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు చేతస్, సంతోష్, ప్రజోత్ సింగ్, భార్గవ్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు రాఖీ కట్టిన మెడికోలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లో రక్షణ చర్యలు తీసుకోవాలని రిమ్స్ జూనియర్ వైద్యురాలు కారుణ్య కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షి షాను మెడికోలు కలిసి పలు సమస్యలను విన్నవించారు. సోమవారం రక్షాబంధన్ సందర్భంగా ముందస్తుగా పలువురు మెడికోలు కలెక్టర్‌కు రాఖీ కట్టారు. రిమ్స్ రక్షణ పరంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ ఎస్పీతో మాట్లాడి పలు సూచనలు చేశారని మెడికో కారుణ్య తెలిపారు. కోల్‌కత్తలో జరిగిన ఘటన నేపథ్యంలో రిమ్స్ సెక్యూరిటి పెంచేలా చూడాలని కోరామని తెలిపారు. కలెక్టర్ కూడా భద్రత చర్యలు మరింత పెంచేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారని తెలిపారు.



రూ.కోట్ల స్థలం..ఆక్రమణల పర్వం..!

● దర్జాగా రిజిస్ట్రేషన్ ● ఇంటి నెంబర్ కూడా కేటాయించిన మున్సిపల్ అధికారులు ● చేతులు మారిన లక్షల రూపాయలు

కంచె చేను మేస్తే... సరిగ్గా ఇదే జరుగుతోంది కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో. కాగజ్‌నగర్ మున్సిపాలిటీకి, ప్రయివేట్ వ్యక్తికి మధ్య వివాదాస్పదంగా ఉన్న సుమారు రూ.4కోట్ల విలువ చేసే స్థలాన్ని ఏకంగా ఒకరు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అంతేకాదు ఆ స్థలంలో ఇల్లు లేకున్నా ఉన్నట్లు మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్ కూడా కేటాయించారు. ఈ స్థలాన్ని కాపాడాల్సిన అధికారులే ఆ స్థలాన్ని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించి కంచె చేను మేసిన చందంగా వ్యవహరించడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మున్సిపాలిటీకి 2008లో జీఓ నెం.1180 తేది 13-10-2008 ద్వారా అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్మిక శాఖకు సంబంధించిన 147/2 సర్వే నెంబర్‌లో 4.50 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఈ స్థలంలో కొద్ది భాగంలో మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించారు. కార్యాలయం చుట్టూ ఉన్న స్థలానికి ప్రహరీ నిర్మించారు. ఈ స్థలంలో మరికొద్ది భాగం రోడ్డుకు అవతలి వైపు ఉండడంతో ఆ స్థలాన్ని అలాగే వదిలేశారు. ఈఎస్ఐ ప్రధాన రహదారి నుండి ఎన్టీఆర్ చౌక్ వెళ్లే మార్గంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఎడమచేతి వైపుకు ఈ స్థలం మిగిలి ఉంది. దీని చుట్టూ ప్రహరీ గోడ లేదు. కనీసం మున్సిపల్ ఆస్తి అని బోర్డు కూడా అమర్చలేదు. 2016లో ఈ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి మున్సిపాలిటీకి నిధులు కేటాయించారు. దీంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభించారు. అప్పట్లో సర్వే నెం.146 పట్టాదారు అయిన రాపెల్లి శ్రీనివాస్ 147/2లోని ఈ స్థలం తనదేనంటూ ఇదే ఏడాది కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. అప్పటి నుండి ఇది కోర్టు పరిధిలోనే ఉంది.

కింది నుండి పైస్థాయి వరకు ముడుపులు

ఈ స్థలం కోర్టు పరిధిలో ఉండి వివాదాస్పద స్థలంగా మారినా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధుల కన్ను దీనిపై పడింది. ఈ స్థలం తనదేనంటూ కోర్టును ఆశ్రయించిన సర్వే నెంబర్ 146 పట్టాదారు రాపెల్లి శ్రీనివాస్ ప్రస్తుతం మృతి చెందడంతో ప్రస్తుతం అతని భార్య రాపెల్లి భాగ్యలక్ష్మి కోర్టు వ్యవహారాలను పర్యవేక్షిస్తోంది. ఈ స్థలంపై కన్నేసిన మున్సిపల్ పాలకవర్గసభ్యులు కొందరు ఈ భూమిని స్వాధీనం చేసుకునేందుకు సిద్దమై రాపెల్లి భాగలక్ష్మితో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఇరువర్గాల మధ్య అంగీకారం కుదరడంతో ఈ స్థలంలో ఇల్లు ఉన్నట్లుగా మున్సిపాలిటీకి ఇంటి నెంబర్ కోసం గత నెల 13న దరఖాస్తు చేసుకున్నారు. గత నెల 18న మున్సిపల్ కమిషనర్ ఇంటి నెం. 1-16-552/4/3/ఎ/1 కేటాయించారు. ఈ ఇంటి నెంబర్ సాయంతో మరుసటి రోజే అంటే గత నెల 19న రాపెల్లి భాగ్యలక్ష్మి తన కుమారుడు రాపెల్లి వెంకటసాయిబాబుకు(రిజిస్ట్రేషన్ నెం.1103/2024) గిఫ్ట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేశారు. దీనికి మూడు వైపులా రోడ్డు, ఒకవైపు నాళా ఉన్నట్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చారు. ఈ హద్దుల ప్రకారం 147/2 సర్వే నెంబర్‌లోని వివాదాస్పద భూమి అని స్పష్టంగా అర్థం అవుతోంది. కోర్టు పరిధిలో ఉన్న ఈ స్థలానికి అధికారులు ఏ విధంగా ఇంటి నెంబర్ కేటాయించారనే విషయంలో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. దీనికి భారీగా ముడుపులు ముట్టడమే కారణమనే ఊహాగానాలు పట్టణంలో వినిపిస్తున్నాయి.




కాగజ్‌నగర్‌లోని ఎన్టీఆర్ చౌక్‌లో వివాదాస్పద భూమి

పాలకవర్గ సభ్యుల పాత్ర ఎంత?

ఇంత జరుగుతున్నా మున్సిపల్ పాలకవర్గం ఎందుకు చోద్యం చూస్తుందనేది ఇక్కడ ప్రశ్నార్థకంగా మారింది. సుమారు రూ.4కోట్ల విలువ కలిగిన ఈ స్థలం ఆక్రమణకు గురై రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటి నెంబర్‌లు కూడా మున్సిపల్ కార్యాలయం నుండి తీసుకున్నా పాలకవర్గం నోరెత్తకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పాలకవర్గ సభ్యులలో కొందరు ఈ డీల్‌లో మధ్యవర్తులుగా కొనసాగుతూ రూ.లక్షలు తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం వెంకటసాయిబాబు పేరు మీద ఉన్న ఈ స్థలంలో అర్థాంతరంగా నిలిచిపోయిన 16 మడిగెలు(దుకాణ సముదాయాలు) ఉన్నాయి. ఒక్కో మడిగెను రూ.30లక్షల వరకు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే నాలుగు మడిగెలకు అడ్వాన్స్ రూపేణా ఒక్కో మడిగెకు రూ.5 లక్షలు తీసుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

> **ఇంటి నెంబర్‌తో పాటు రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేస్తాం : అంజయ్య, మున్సిపల్ కమిషనర్**
>
> వివాదాస్పద భూమిలో ఇంటి నెంబర్ కేటాయించడంలో తప్పిదం జరిగింది. సెల్ఫ్ అసెస్‌మెంట్ ద్వారా అతను ఇంటి నెంబర్ తీసుకున్నట్లుగా ఉంది. ఆ ఇంటి నెంబర్ రద్దు చేస్తాం. అదే విధంగా 147/2 సర్వే నెంబర్ హద్దులతో ఉన్న రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని రిజిస్ట్రార్‌కు లేఖ రాస్తాం. ఈ స్థల వివాదం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది.



GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
KAGAZNAGAR MUNICIPALITY,
ASIFABAD DISTRICT


ఇంటి నెంబర్ కేటాయిస్తూ మున్సిపల్ అధికారులు జారీ చేసిన పత్రం



REGISTRATION & STAMPS DEPARTMENT
Government of Telangana

Deed Particulars of a Document

వివాదాస్పద భూమి హద్దులతో ఉన్న రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్ పత్రం



ఈ భూమికి సంబంధించిన సర్వేయర్ ఇచ్చిన మ్యాప్

మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల అదనపు గదుల పరిశీలన



నవతెలంగాణ-ముథోల్

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల అదనపు గదులను శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న ఆధ్వర్యంలో పరిశీలించారు. ఇటీవలే పాఠశాలను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తనిఖీ చేసిన విషయం తెలిసిందే. దీంతో విద్యార్థులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. పక్కనే ఉన్న ప్రైవేటు భవనంలో అదనపు గదులను అద్దెకి ఇవ్వాలని భవన యాజమానిని ఒప్పించారు. ఎమ్మెల్యే సూచన మేరకు స్థానిక బిజెపి నాయకులు అదనపు గదులను పరిశీలించారు. గదుల కొరతతో నిర్మల్‌కు తరలిన కళాశాల ముథోల్‌కు వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ ఎంపిటిసి దేవోజీ భూమెష్, నాయకులు సతీష్‌రెడ్డి, సప్పటోల్ల పోతన్న, మోహన్ యాదవ్, తాటివార్ రమేష్, దేవన్న, సాయినాథ్, సుభాష్ పాల్గొన్నారు.

స్వార్థం కోసం బీఆర్ఎస్ లేనిపోని ఆరోపణలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్వార్థం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని బద్నాం చేయడానికి బీఆర్ఎస్ లేనిపోని ఆరోపణలు చేస్తోందని డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం ప్రజాసేవ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన అప్పులను తీర్చడానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాక ముందు రైతులకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా ఇబ్బందులు వస్తున్నాయన్నారు. వాటిని కూడా పరిష్కరించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దీన్ని రాజకీయ లబ్ది కోసం వాడుకుంటూ రైతులను రెచ్చగొట్టేలా మాట్లాడడం బీఆర్ఎస్‌కు తగదన్నారు. మరోసారి సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.

ఎస్ఐని సన్మానించిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-లోకేశ్వరం

నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన గుమ్ముల అశోక్‌ను బుధవారం రాజురా బీజేవైఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్తాగౌడ్, ఐటి సోషల్ మీడియా కన్వీనర్ నల్ల సురేష్, బీజేవైఎం నాయకులు వినీత్, రాజు, రాకేష్, వినోద్ పాల్గొన్నారు.

మండల ఏఓగా జాడి మిలింద్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ మండల వ్యవసాయ అధికారిగా జాడి మిలింద్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వాంకిడి మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన మిలింద్ ఆసిఫాబాద్ వ్యవసాయ అధికారిగా బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఖాదర్ హుస్సేన్ బదిలీపై వెళ్ళాడు. ఆసిఫాబాద్ నూతన ఏఓగా బాధ్యతలు స్వీకరించిన మిలింద్‌కు, బాబా పూర్ ఏఈఓగా బాధ్యతలు స్వీకరించిన జి.వెంకటేష్‌కు మండలంలోని ఏఈఓలు ఇతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. రైతులకు అందుబాటులో ఉంటు వారికి వ్యవసాయం లాభసాటిగా అయ్యేలా తమ వంతు సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా ఏఓ అన్నారు. కార్యక్రమంలో చిరంజీవి, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలి

● ఎన్‌పీఆర్‌డీ జిల్లా 3వ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి యం.అడివయ్య

నవతెలంగాణ ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పెన్షన్స్ పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, పెన్షన్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.300ను రూ.3వేల వరకు పెంచాలని ఎన్పీఆర్డి రాష్ట్ర కార్యదర్శి అడివయ్య తెలిపారు. శనివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా 3వ మహాసభలు పట్టణంలోని సుందరయ్య భవనంలో అధ్యక్షులు మెస్రం నగేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిధిగా అడివయ్య హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పింఛన్లకు తన వాటా 2011 నుండి కేవలం రూ.300 ఇస్తోందన్నారు. రూ.300తో బతికేది ఎలా అని ప్రశ్నించారు. నిత్యావసర సరకుల ధరలు గడిచిన 13ఏండ్ల కాలంలో 300 రెట్లు పెరిగాయని, ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పెన్షన్స్ ఎందుకు పెంచడం లేదన్నారు. 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' అంటున్న కేంద్ర ప్రభుత్వం పెన్షన్స్ ఎందుకు పెంచడం లేదని అన్నారు. పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచకుండా వికలాంగుల గురించి మాట్లాడే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్ 6000, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్స్ 4000కు పెంచుతామని హామీ ఇచ్చారని, కానీ ప్రభుత్వం ఏర్పడి 8నెలలు గడుస్తున్నా పెన్షన్స్ పెంపు గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ నిర్ణయం కోసం 44,49,767 మంది ఆసరా లబ్దిదారులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. 2024 జనవరి నుండే పెంచిన పెన్షన్స్ అమలు చేస్తామని చెప్పారని, అధికారంలోకి వచ్చాక పెన్షన్ పెంపు గురించి పట్టించుకోకపోవడం లబ్దిదారులను మోసం చేయడమే అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, 2016ఆర్పిడబ్ల్యూడీ చట్టం అమలు వంటి వాటిని వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాలపరిమితి ముగిసిన సదరం సర్టిఫికెట్స్ వెంటనే రెన్యూవల్ చేయాలన్నారు. వేలాది మంది సదరం సర్టిఫికెట్లపై డాక్టర్స్ సంతకాలు లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. ప్రస్తుతం క్యాంపు నిర్వహిస్తున్న డాక్టర్స్ సంతకాలు పెట్టే విదంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. చట్టం కొత్తగా గుర్తించిన 14రకాల వైకల్యాలకు సదరం సర్టిఫికెట్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, తలసేమియా, సికిల్‌సెల్, హేమోఫీలియా, అంటీజం, కండరాల క్షీణత, న్యూరోలాజికల్ డిజార్డర్స్ వంటి వైకల్యాలు కలిగిన వారికి నేటికీ కూడా ప్రత్యేకంగా సదరం సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. ఈ సమస్యలన్నింటి పరిష్కారం కోసం సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. అందుకోసం మహాసభల్లో కొత్త కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కమిటీ జిల్లాలో వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా బండి దత్తాత్రి, అధ్యక్షులుగా మెస్రం నగేష్, కార్యదర్శిగా ఆరిఫా బేగం, ఉపాధ్యక్షులుగా నుస్రత్ బేగం, ఎం.దత్తు, అనసూయ, సహాయ కార్యదర్శులుగా రాజేష్, పొచ్చన్న, శత్రుఘన్ ఎన్నికయ్యారు.



'గీత శక్తి' పుస్తకం సమాజానికి మార్గదర్శనం



నవతెలంగాణ-ముథోల్.

గీత శక్తి పుస్తకం సమాజానికి మార్గదర్శనగా నిలుస్తుందని కవి, రచయిత, చిమ్ని ప్రక్రియ సృష్టికర్త జాదవ్ పుండలిక్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో శనివారం కవిరెడ్ల బాలాజీ రాసిన గీత శక్తి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పుస్తక రచయిత రెడ్ల బాలాజీ గీత శక్తి పుస్తకంలో వంద ఎనిమిది వచన కవితలు రాశారని, ప్రతి కవిత సమాజ హితానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇలాంటి రచనలు మరెన్నో వెలువడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు పాఠశాల వేదిక కావడం చాలా గర్వంగా ఉందన్నారు. విద్యార్థులందరూ సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని, ఆత్మ విశ్వాసాన్ని నింపే గీతను ప్రతి ఒక్కరూ చదవడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను ఆలపించి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో కవులను, కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవులు కృష్ణమూర్తి, పీసర శ్రీనివాస్‌గౌడ్, బసవరాజు, రవి, తిరుమల రైస్ మిల్ ప్రతినిధి కౌటిల్ కృష్ణమూర్తి, గంగయ్య, కళ్యాణ్‌కార్, వినాయక్ అడ్వకేట్, వినయ్ కుమార్, ఎన్నారై బాజీరావు పాటిల్, రాకేష్‌రెడ్డి, ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ ఇన్ఫెక్ట్ మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్, శ్రీహరి, రబీంద్రా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్ పాల్గొన్నారు.

క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలి



కాసిపేట : సోమగూడెం భరత్ కాలనీ క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని క్రీడాకారులు, వాకర్స్ కోరారు. శనివారం క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతేడాది ఓపెన్ జిమ్ వచ్చినా నేటి వరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ గ్రౌండ్‌కు సోమగూడెం(బి), సోమగూడెం(కె), లంబాడితండా, పెద్దనపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన క్రీడాకారులు, వాకర్స్, చిన్నపిల్లలు, వివిధ ఉద్యోగాల కోసం రన్నింగ్, వాకింగ్, వ్యాయామాలు చేసేందుకు వందల మంది వస్తుంటారని, కనీస సౌకర్యాలు లేకున్నా గతంలో 8మంది వాలీబాల్ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. సౌకర్యాలు కల్పిస్తే మరింత మంది తమ నైపుణ్యానికి పదును పెడతారన్నారు. కాని ఈ గ్రౌండ్‌లో సరైన సౌకర్యాలు లేక ఇక్కడికి వచ్చేవారు ఇబ్బందులకు గురవుతున్నారని, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యేకు, ప్రభుత్వ అధికారులకు, సింగరేణి జీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, వాకర్స్ సంకె రవి, మద్దెల బానేశ్, అజ్మీరా శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, లకావత్ రాజేష్, శివకుమార్, తులసీరాం, సాయికుమార్, రమేష్, కిరణ్, అశ్విన్, చందర్, శేఖర్ పాల్గొన్నారు.

ఉదారత చాటుకున్న ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-బేల

మండలంలోని చప్రాల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం కోసం విద్యార్థులకు ప్లేట్‌లను పంపిణీ చేసి ఉదార చాటుకున్నాడు అదే పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు బి.రమేష్. తన పూర్వ విద్యార్థి సుమేద్ బోధితో కలిసి రూ.10వేల విలువైన ప్లేట్లను కొనుగోలు చేసి శనివారం విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కె.రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీడీఓకు ఘన సన్మానం

నవతెలంగాణ-లోకేశ్వరం



ఇటీవల జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న మండల ఎంపీడీఓ సోలమన్ రాజ్‌ను శనివారం మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మెన్ ఎం.ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ అంబకంటి శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

నవతెలంగాణ-తలమడుగు



పురుగులమందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సాయిలింగి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగి గ్రామానికి చెందిన రాగి వినోద్(32) మద్యానికి బానిసై పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు రాగి వినోద్ ఈనెల 3న ఇంట్లో పురుగులమందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి, రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించినట్లు తెలిపారు. మృతుడు గత కొద్ది నెలల నుంచి మద్యానికి బానిసై కాగా ఏడు సంవత్సరాల కింద పెళ్లి కాగా సంతానం లేకపోవడంతో అతిగా మద్యం తాగుతూ మత్తులో పురుగులమందు తాగి మరణించినట్టు తెలిపారు.

లైంగికదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్
- మహిళా రక్షణ చట్టాలను మరింత కఠినతరం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కోల్‌కతా ఆర్జీకర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై లైంగికదాడి చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రిమ్స్ ఎదుట రిమ్స్ కార్మికులు, డాక్టర్లతో కలిసి నిరసన చేపట్టారు. కోల్‌కతా ఆర్జీకర్ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యురాలి పైన అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను పట్టుకోవడంలో తృణమూల్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. మరోవైపు బుధవారం రాత్రి సాక్ష్యాలు ఆనవాళ్లు దొరకకుండా తృణమూల్ కాంగ్రెస్ గుండాలు కొన్ని వేల మంది ఆస్పత్రి పైన దాడి చేసి ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అత్యాచార దోషులను కాపాడటానికి తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని 8 మంది ఆస్పత్రి పై దాడి చేసి ఆనవాళ సాక్షాలు ధ్వంసం చేస్తున్నా పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరించడం సభ్య సమాజాన్ని తలదించుకునే విధంగా ఉందన్నారు. ఈ ఘటనకు కారణమైన నిందితులందరిని కఠినంగా శిక్షించాలి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా రక్షణ చట్టాలను కాగితాలకే పరిమితం చేయకుండా పకడ్బందీగా అమలు చేయాలన్నారు. శిక్షలను మరింత కఠిన తరం చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు ముకినేపల్లి గంగన్న, సహాయ కార్యదర్శి ఎస్.నవీన్ కుమార్, నాయకులు పండుగ పొచ్చన్న, రమాకాంత్, రమేష్, రాణి, సునీత, పార్వతి, సంగీత, కవిత, వనిత పాల్గొన్నారు.

పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో...

వైద్య కళాశాల విద్యార్థినిని హత్య చేసిన దుండగుల్ని కఠినంగా శిక్షించాలని, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పెర్క గంగమ్మ, దుర్గం కళావతి అన్నారు. శనివారం పట్టణంలోని కుమురంభీం భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కోల్‌కతాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలుపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగుల్ని కఠినంగా శిక్షించాలన్నారు. అమ్మాయిపై అత్యాచారం జరిగిన హత్య చేసిన కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. సెమినార్ హాల్లో జూనియర్ వైద్యురాలిపై అత్యంత పాశవికంగా దాడి చేస్తుంటే ఆస్పత్రిలో ఉన్న వారికి తెలియకపోవడం, యాజమాన్యం ఆలస్యంగా స్పందించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితి ఉందన్నారు. సంఘటనపై దేశవ్యాప్తంగా వైద్యులు నిరసన తెలుపుతున్న పరిస్థితి ఉన్నప్పటికిని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కూడా సకాలంలో స్పందించకుండా ఉండటం దేనికి నిదర్శనమన్నారు. ఈ దేశంలో ఆడపిల్లల పట్ల వీళ్లకున్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. ఆడపిల్లల రక్షణకై అతి కఠినమైన చట్టాలను ఎందుకు తీసుకురావడం లేదని మండిపడ్డారు. ఆ అమ్మాయి కుటుంబానికి న్యాయం చేయాలని, రూ.10 కోట్ల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కోశాధికారి తారాబాయి, జిల్లా నాయకులు లక్ష్మి పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో...

కోల్‌కతా సంఘటన అత్యంత దారుణమని ఇప్పటివరకు బాధ్యులను గుర్తించకపోవడం శోచనీయం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ అన్నారు. శనివారం డాక్టర్ వైద్య విద్యార్థిని అత్యాచారం ఘటనకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో రిమ్స్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ నర్సింగ్ విద్యార్థులు, పారామెడికల్ విద్యార్థులు, ఏబీవీపీ నగర కార్యదర్శి కార్తీక్, నిఖిల్, అరుణ్, ఉదయ్, శివసాయి, శ్రీశాంత్ పాల్గొన్నారు.

ఉట్నూర్ : పశ్చిమ బెంగాల్ కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచార ఘటనకు పాల్పడిన నిందుతులని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి, పాఠశాల విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం పాఠశాలను బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో సడిగే రాజ్‌కుమార్, భూమన్న, ముజీబ్, గిరి పాల్గొన్నారు.

నిర్మల్ : కోల్‌కతాలో వైద్య విద్యార్థినిని దారుణంగా అత్యాచారం చేసి హత్య చేయడంపై నిర్మల్ ఐఎంఏ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ లైన్‌లో శనివారం వైద్యులు నిరసన తెలిపారు. ఈ ఘటనకు పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు అవుట్ పేషంట్ సేవలను నిలిపివేసినట్లు వెల్లడించారు. ఒక రోజంతా సాధారణ వైద్య సేవలు బంద్ ఉంటాయని, అత్యవసర వైద్య సేవలు మాత్రం కొనసాగుతాయని తెలిపారు. శిక్షణలో ఉన్న వైద్యురాలిని అత్యంత దారుణంగా హతమార్చిన ఈ ఘటనపై యావత్ సమాజం స్పందించాలని కోరారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అభిలాష అభినవ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఐఎంఏ నిర్మల్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ ప్రమోద్, చంద్రారెడ్డి, డాక్టర్ అప్పాల చక్రధరి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, డాక్టర్ రజిని, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చోడ : కోలకతా వైద్యవిద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి అంబేద్కర్ చౌరస్తా, శివాజీ చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలను కాపాడే డాక్టర్లపై అత్యాచారాలు, హత్యలు చేయడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. డాక్టర్లకు వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ప్రశాంత్, హెల్త్ అసిస్టెంట్ సుభాష్, రవికిరణ్, కైలాస్, పీహెచ్ఎన్ రాజుబాయి, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

తాంసి : కోల్‌కతాలో వైద్యురాలుపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావ్యతో పాటు ఆరోగ్య సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ఎందరో ప్రాణాలను తమ వైద్య వృత్తిలో భాగంగా ప్రాణాలను కాపాడిన మహిళా వైద్యులకు కనీసం మనా ప్రాణాల రక్షణ లేకుండా పోయిందన్నారు. వైద్యురాలను హత్య చేసి ఎన్ని రోజులు గడుస్తున్న నిందితులను గుర్తించలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ తులసీరామ్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

బోథ్ : కోల్‌కతా వైద్యవిద్యార్థినిపై అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో డాక్టర్ల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి ప్రసాద్, డాక్టర్ శైలజ, డాక్టర్ ఇందూరి, డాక్టర్ విజేష్ రాథోడ్, గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథ్, డాక్టర్లు అశోక్, సదాశివ్, నాగభూషణం, కిషోర్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : కోల్‌కతాలో వైద్యవిద్యార్థినిపై అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని శనివారం మండల కేంద్రంలో ఆర్ఎంపీ వైద్యుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్



నిర్మల్



రుణమాఫీ కాని రైతులు అధైర్య పడొద్దు



నవతెలంగాణ-తలమడుగు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారికోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టి రైతులందరికీ రుణమాఫీ అయ్యేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు లక్షల పైనున్న రైతులకు కూడా త్వరలో కొత్త మార్గదర్శకాలు వస్తాయని, ఎవరు అధైర్య పడద్దని రైతులను కోరారు. రైతులు అధైర్యపడకుండా గుండె నిబ్బరంతో ఉండాలన్నారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ద్వారా రైతులకు జరిగిన నష్టాన్ని త్వరలోనే ప్రభుత్వం డబ్బులు రిలీజ్ చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, కాంగ్రెస్ కన్వీనర్ కళ్యాణ రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు వెంకన్న యాదవ్, కౌడల సంతోష్, నాయకులు ఎల్ ప్రవీణ్‌రెడ్డి, పోశెట్టి, రాంరెడ్డి, రాములు, సుభాష్, రాజేశ్వర్, విలాస్ యాదవ్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్ పాసుల పంపిణీ



నవతెలంగాణ-నిర్మల్

సోన్ మండల కేంద్రంలో అర్హులైన 30 మంది దివ్యాంగులకు ఆర్టీసీ సిబ్బంది టివి.రమణ, సిర్గాపూర్ సాయారెడ్డి, కందేల శంకర్ లు బస్ పాసులను శనివారం అందచేశారు. ఈ బస్‌పాస్ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణంలో 50 శాతం రాయితీ ఆఫ్ టికెట్ తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సోన్ మండలాధ్యక్షులు యాదగిరి, మాదాపూర్ మహేందర్, కార్యదర్శి టి.లక్ష్మణ్, మండల దివ్యాంగులు పాల్గొన్నారు.

పాఠశాలలో రాఖీ పండుగ విశిష్టత



నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాఖీ పౌర్ణమి పండగ విశిష్టత గురించి విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేసి అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎంఈఓ శ్రీకాంత్‌కు ఉపాధ్యాయురాలు కరుణ రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినులు, తోటి విద్యార్థుల కు రాఖీలు కట్టారు. రాఖీలు కట్టిన విద్యార్థినులకు మొక్కలను బహుమతిగా అందించారు. ఈ సదర్భంగా ఎంఈఓ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలందరిలో సోదర, సోదరీ భావాన్ని పెంపొందుతుందని అన్నారు. నీవు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూనినాదాన్ని ఇస్తూ విద్యార్థులకు దేశభక్తి పెంపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాగీతేష్, సతీష్, చిననర్సిములు, సందీప్, శ్రీనివాస్, కరుణ పాల్గొన్నారు.

ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా రాఖీలు

నవతెలంగాణ-నిర్మల్

రాఖీ పండక్కి దూర ప్రాంతాలకు వెళ్లలేని అక్కా చెల్లెళ్ళ కొరకు నిర్మల్ బస్టాండ్‌లో పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల వారి సౌకర్యం కొరకు డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి ప్రత్యేక రాఖీ కౌంటర్ ను శనివారం ఏర్పాటు చేశారు. ప్రయాణికులు నిర్మల్ పట్టణ, పరిసర ప్రాంతాల వారు ఆర్టీసీ లాజిస్టిక్‌తో రాఖీలు స్వీట్లు పంపవచ్చని, అతి తక్కువ ఖర్చుతో అతి వేగంగా మీ వస్తువులు చేరవేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, స్టేషన్ మేనేజర్ ఎఆర్‌రెడ్డి, లాజిస్టిక్ ఆపరేషన్ టీమ్ మెంబర్ కిషోర్ కుమార్, ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

బంద్ సంపూర్ణం

సిరికొండ



నవతెలంగాణ-ఉట్నూర్

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు ఖండిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్ ప్రకటించామని రాథోడ్ రితేష్, గోపి అన్నారు. శనివారం వినాయక్ చౌక్ నుంచి ఐబీ చౌరస్తా వరకు భారీగా ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛందంగా అన్ని వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, హోటల్స్, షాపింగ్ మాల్స్‌లు స్వచ్ఛందగా బంద్ ప్రకటించారు. మద్దతు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిరసన ర్యాలీలో కొండరి రమేష్, శేషెరావు, సుమన్‌బాయి, శ్రీనివాస్, అమర్‌నాథ్, మహిళలు, నాయకులు, హిందూ ఐక్యవేదిక ప్రజలు పాల్గొన్నారు.

నార్నూర్ : బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని హిందూ సంఘాల పరిషత్, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం గాదిగూడ మండల కేంద్రంలో హనుమాన్ ఆలయం నుంచి కుమురంభీం చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై దాడులు పెరిగిపోతున్నాయని ధర్నా చేసి ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు శివాజీ, నాయకులు సోము, మెస్రం వెంకటేష్ ఉన్నారు.

సిరికొండ : బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరిగిన దాడులకు నిరసనగా శనివారం నిర్వహించ తలపెట్టిన బంద్ విజయవంతమైంది. ఉదయం గ్రామంలోని విధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ దేశాలు హిందువులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించాలని పలువురు డిమాండ్ చేశారు. మార్కెట్ సముదాయాలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఎస్సై నవీన్ నేతృత్వంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

- రుణమాఫీపై ఆగ్రహించిన రైతులు



నవతెలంగాణ-తలమడుగు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీపై ఇచ్చిన మాట తప్పారంటూ శనివారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను శవయాత్రగా ఊరేగింపు చేసి, సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు నల్ల పద్మాకర్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్9న రెండు లక్షల కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 17 తేదీ వరకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడగా ముందే అందరి రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాల సంబంధం లేకుండా రైతులందరూ కలిసి స్వచ్ఛందంగా రుణమాఫీ కోసం పోరాటం చేస్తున్నామన్నారు. 15 రోజులలో రెండు లక్షల రుణమాఫీ కానీ పక్షంలో మండల రైతులతో కలిసి తెలంగాణ ఉద్యమంల ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమానికి ముందు సీఎం దిష్టిబొమ్మను గ్రామంలో ఊరేగింపు చేశారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేయడానికి రైతులు ప్రయత్నించగా తాంసి తలమడుగు పోలీసులు అడ్డుకున్నప్పటికీ రైతులు దిష్టిబొమ్మకు పెట్రోలు పోసి నిప్పట్టించారు. ఈ కార్యక్రమంలో రైతులు మేకల రవికాంత్ యాదవ్, ప్రేమేందర్‌రెడ్డి, భూత దేవన్న, ఎలుగు ఆనంద్, కాటిపెల్లి సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎలుగు చంటి, మాజీ ఎంపీపీ కట్కం దేవన్న, రాకేష్, భూమన్న, సత్యపాల్ పాల్గొన్నారు.

జైనథ్ : ఆరు కాలం కష్టపడి పంట పండించే రైతుకి కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల రుణమాఫీని ప్రకటించింది. మండల రైతులకి మూడు దఫాలుగా ప్రకటించిన రైతు రుణమాఫీ రాకపోవడంతో మండల కేంద్రంలో శనివారం బోరజ్ నుంచి మహారాష్ట్రకు వెళ్లే జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు. పెద్ద మొత్తంలో చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న రైతులు అందరూ కలిసి ఆందోళన చేశారు. తమకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో ఒక లక్ష 30 వేలు ఉన్న కూడా రుణమాఫీ కాలేదని దీనికి అధికారులు సమాధానం తెలుపాలని అన్నారు. రోడ్డుపైన కూర్చొని జైజవాన్ జైకిసాన్ నినాదాలు చేస్తూ నిరసనను తెలిపారు. తమకు అధికారుల అన్యాయం చేశారని, తదుపరి చర్యలు తీసుకొని తమకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు కిరువైపులా భారీ మొత్తంలో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. విషయాన్ని తెలుసుకున్న శిక్షణ కలెక్టర్ అభిగ్యాన్ మలవియా రైతులతో మాట్లాడారు. అయినప్పటికీ తగ్గకపోవడంతో డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి ఫోన్ ద్వారా కలెక్టర్‌తో రైతులకి మాట్లాడించారు. ప్రతి ఒక్కరికి రుణమాఫీ వస్తుందని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నామని కలెక్టర్ తెలుపడంతో రైతులు నిరసనను విరమించారు.

నేరడిగొండ



తాంసి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి, మాట తప్పడాన్ని నిరసిస్తూ శనివారం భీంపూర్ మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ సుధాకర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాగైనా గద్దెనెక్కాలని వాగ్దానాలు ఇచ్చి రైతులకు ఏకకాలంలో ఆగస్టు 15న రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన సీఎం మాట తప్పారని అన్నారు. కనీసం 40 శాతం రైతులకు కూడా రుణమాఫీ పడలేదని, రేషన్ కార్డు సాకు చెప్పి రూ.2లక్షలకు పైన ఉన్న రుణం డబ్బులు కడితెనే రెండు లక్షలు వేయడం జరుగుతుందని రైతులను మోసం చేశారని అన్నారు. వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని లేని పక్షంలో రైతులంతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ సిబ్బంది సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింబాజీ, సంజీవరెడ్డి, సంతోష్, అనిల్, అఫ్రోజ్, ఉత్తం, రాజన్న, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంలోని రుణమాఫీపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయానికి వెళ్లి రుణమాఫీ రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏఓ కార్యాలయం ఎదుట రుణమాఫీ రాలేదని నిరసన తెలిపారు. రైతులకు రుణమాఫీ పేరుతో మభ్యపెడుతున్నారని రైతులను వ్యవసాయ పనులకు కూడా వెళ్లకుండా బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారని మహేందర్ జాదవ్ అన్నారు. తక్కువ శాతం ఉన్న రుణమాఫీ చేసి రైతులను సంతోష పెడుతూ నట్టు మరోవైపు మోసం చేస్తున్నారని మండిపడ్డారు, రైతులకు న్యాయం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ కోరారు. న్యాయం చేయని తదుపరి గిరిజన లంబాడీల ఐక్యవేదిక మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ మండల అధ్యక్షుడు సందీప్ నాయక్, లైవ్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

జైనథ్



తాంసి



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
ఆదివారం | 18 ఆగస్టు, 2024 | www.navatelangana.com

సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు

నవతెలంగాణ-కెరమెరి



సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ అంజాద్ పాషా అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 19 నుండి గ్రామస్థాయిలో సీజనల్ వ్యాధులపైన అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు చర్యలో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు వారంలో రెండు దఫాలుగా గ్రామపంచాయతీలను సందర్శించి పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, నోడల్ అధికారి ఆడే ప్రకాష్, ప్రత్యేకాధికారులు చంద్ర శేఖర్, పంచాయతీ కార్యదర్శులు సతీష్ పాల్గొన్నారు.

మంగి అటవీ ప్రాంతంలో పులి సంచారం

నవతెలంగాణ-తిర్యాణి



మండలంలోని మంగి అటవీ ప్రాంతంలో పులి సంచారం ఉన్నట్లు ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగి అటవీ పరిధిలోని ముల్యాల మంద బీట్ పరిధిలో శనివారం పులి అడుగులను గుర్తించినట్లు, ప్రజలు ఎవరు కూడా గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోనికి వెళ్లకూడదన్నారు. పశువుల కాపర్లు పంట చేనులోకి వెళ్లేవారు. జాగ్రత్త వహించాలని, పులి జాడ కోసం తిర్యాణి, గిన్నెదరి రేంజ్ సిబ్బంది గాలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తిర్యాణి, గిన్నెదరి అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ పేద ఆడబిడ్డలకు వరం

- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



నవతెలంగాణ-బెజ్జూర్

కళ్యాణ లక్ష్మి పథకం పేద ఆడబిడ్డలకు వరమని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 57 కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ప్రాణహిత వరదల వల్ల నష్టపోయిన రైతాంగానికి పరిహారం ఇప్పించేలా కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని సోమిని, మొగవెల్లి వంతెనలతో పాటు రోడ్ల కోసం అటవీ శాఖ అనుమతులు లేక ఇబ్బంది పడుతున్నారని త్వరలో అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో నీరు నిలవకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి జ్వరాల బారిన పడకుండా గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ వేయాలని అధికారులను ఆదేశించారు. కౌటాల మండలంలో గుండాయి పేట గ్రామంలో జ్వరాలతో ఇద్దరు మరణించడం బాధాకరమన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలోని సిద్దేశ్వర గుట్ట, కంకాలమ్మ గుట్ట పాలరాపు గుట్ట, ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. వచ్చేయేడాది నుంచి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు త్వరలో వచ్చే అవకాశాలున్నాయని గ్రామాల్లో నిధులను సద్వినియోగం చేయాల్సిందిగా కోరారు. అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధి జరగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గౌరీ శంకర్, డిప్యూటీ తహసీల్దార్ నాయక్, ఆర్ఐ సంతోష్, మాజీ ఎంపీపీలు కొండ్ర మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్, కాంగ్రెస్ అధ్యక్షులు బూస శంకర్, బీజేపీ అధ్యక్షులు బాలకృష్ణ, నాయకులు జావిద్ అలీ, హకీమ్, తిరుపతి, రాజారామ్, దిగంబర్ పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండల కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా కల్యాణ లక్ష్మీ పథకాన్ని అమలు చేస్తున్నామని, ప్రజలందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించారు. గ్రామస్తులు, గ్రామ కార్యదర్శి ఆసిఫ్ అలీ గ్రామపంచాయతీ భవనం పూర్తిగా వర్షానికి తడిసి నీళు కారుతున్నాయని, భవనానికి 40 సంవత్సరాలు పూర్తయ్యాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానాలో డబ్బులు లేక అభివృద్ధి కుంటుపడి, కార్యక్రమాలు జరగడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించక పోయిన, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎపీఓ గోవర్ధన్ సింగ్, ఆర్ఐ జాఫర్, విజయ్ కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్, తుకారాం, సుశీల్ మండల్, నానాజీ, దుబ్బుల మురళీ, మహేందర్ గౌడ్, చాప్లె సుధాకర్, పవన్ పురోహిత్, నగపురే మోహన్, పురుషోత్తమాచారి, చౌదరి నవీన్, బద్రేశ్వర్, భీమేష్, పుప్పాల మల్లేష్ పాల్గొన్నారు.

ఆ సర్వే నెంబర్లను మున్సిపాలిటీలో కలపాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో వార్డుల విభజన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సర్వేనెంబర్ 63, 64, 65లను మున్సిపాలిటీలో కలపాలని సదరు సర్వే నెంబర్లులో నివాసముంటున్న ప్రజలు శనివారం మున్సిపల్ కమిషనర్ భుజంగరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసిఫాబాద్‌ను మున్సిపాలిటీగా ప్రకటించడం సంతోషంగా ఉందని నూతన గ్రామపంచాయతీ రాజంపేటలో పట్ట భూములకు సంబంధించిన 63, 64, 65 సర్వే నెంబర్లను కలపడంతో ఆ సర్వే నెంబర్లలో నివాసం ఉంటున్న తాము ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. మైదాన ప్రాంతాల్లో నివాసం ఉంటున్న తమను ఏజెన్సీ పంచాయతీలో విలీనం చేయడం వల్ల భవిష్యత్తులో రుణాలు ఇతర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. తమ విన్నపాన్ని మన్నించి వార్డుల విభజనలో తమ సర్వే నెంబర్లు మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు గిరీష్, సతీష్, ప్రదీప్, ప్రహ్లాద్, వెంకటేష్ గౌడ్, మహేష్ గౌడ్, సంతోష్, గిరి గౌడ్, గోవింద్, నరేష్, వినాయక్, ఆశిష్ పాల్గొన్నారు.

ఎంఈఓకు ఘన వీడ్కోలు

నవతెలంగాణ-కౌటాల

మండల విద్యాశాఖాధికారిగా ఇరవై సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఎస్.సోమయ్యకు శనివారం వీడ్కోలు, అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇరవై సంవత్సరాలు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా అందరితో కలిసి మెలిసి మండల ఉపాధ్యాయులందరిని కుటుంబ సభ్యులుగా చూసుకున్నారని తెలిపారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు ఎంఈఓను శాలువాలతో సన్మానించారు. అదే విధంగా నూతనంగా మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తోట రమేష్‌ను సత్కరించారు. ఇందులో మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు ఏటుకూరి శ్రీనివాసరావు, మడవి హనుమంతు, తంగళ్ళపల్లి రాకేష్, ఎంఎల్ రాజు, మార్త రమేష్, యుఎస్ చారి, హెచ్‌ఎం జి.నానాజీ, అరుణ్ కుమార్, జయరాజు, నారాయణ సింగ్, గావుడె హనుమంతు, తిరుపతి, అశోక్, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఏజెన్సీ గ్రామాల్లో దంచి కొట్టిన వాన

- ఒంటిమామిడిలో ఇండ్లలోకి చేరిన వరదనీరు
- వట్టివాగు గేట్ల ఎత్తివేత



ఒంటి మామిడిలో ఇండ్ల మధ్యలో నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో శుక్రవారం సాయంత్రం నుండి శనివారం వరకు ఏజెన్సీ ప్రాంతాలైన తిర్యాణి, కెరమెరి, జైనూర్, లింగాపూర్, సిర్పూర్(యు) మండలాల్లో వాన దంచి కొట్టింది. తిర్యాణి మండలంలోని ఒంటిమామిడి గ్రామంలో కురిసిన భారీ వర్షానికి అటవీ ప్రాంతంలో నుండి వరద నీరు ఇండ్లలోకి చేరడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. గతంలో దంతన్‌పెల్లి గ్రామంలో భూగర్భ జలం బయటికి వస్తున్న నేపథ్యంలో గడిచిన వేసవి కాలంలో గ్రామంలోని అన్ని ఇండ్లలో సిమెంట్‌తో సింగరేణి ఆధ్వర్యంలో ఫ్లోరింగ్ చేశారు. దీనితో వారి బాధ తప్పగా ప్రస్తుతం పక్కనే ఉన్న ఒంటిమామిడి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.

వట్టివాగు గేట్ల ఎత్తివేత

మండలంలోని వట్టివాగు ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరగడంతో అధికారులు శుక్రవారం రాత్రి మూడు, నాలుగు నెంబర్ గల రెండు గేట్లను 0.20 మీటర్లు పైకెత్తి 720 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. ప్రస్తుత వర్షాకాలంలో వట్టివాగు గేట్లను ఎత్తడం మొదటిసారి కావడంతో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. 241.50 మీటర్ల సామర్థ్యం ఉన్న బ్యారేజీలో ప్రస్తుతం 239.50 మీటర్లకు చేరుకోవడంతో నీటిని కిందికి వదులుతున్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో భారీ వర్షం

శుక్రవారం ఉదయం నుండి శనివారం ఉదయం వరకు జిల్లాలోని ఏజెన్సీ మండలాలలో భారీ వర్షం కురిసింది. జిల్లాలోని జైనూరులో 8.4, మిల్లీమీటర్లు సిరిపూర్(యు)లో 14.6, లింగాపూర్‌లో 17.2, తిర్యాణిలో 42.6, రెబ్బెనలో 27.2, ఆసిఫాబాద్‌లో 48.6, కెరమెరిలో 44.2 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. మిగతా మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.



వట్టివాగు ప్రాజెక్టుల గేట్ల ఎత్తివేత

పీఏసీఎస్ అవినీతిపై విచారణ జరిపించాలి

- ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం, ఏడీసీసీ బ్యాంకులను సందర్శించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రుణమాఫీ పథకాన్ని రైతులకు వెంటనే అందజేయాలని అధికారులు ఆదేశించారు. మండలంలో 1155 మందికి మూడు విడుతల్లో రుణమాఫీ ప్రభుత్వం మంజూరు చేస్తే ఇప్పటి వరకు కేవలం 150 మందికి రుణమాఫీ అందజేసినట్లు తెలిపారు. సహకార సంఘం అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు రుణమాఫీ వారి ఖాతాలో జమకావడం లేదని, రైతుల రుణమాఫీని రైతుల ఖాతాల్లో వెంటనే జమచేయాలని అధికారులను ఆదేశించారు. బెజ్జూర్ సహకార సంఘంలో జరిగిన అవినీతి అక్రమాలపై ఆదిలాబాద్ జిల్లా ఏడీసీసీ సీఈఓ శ్రీధర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. సంఘం అవినీతి అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై రాష్ట్ర కోపరేటివ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో బెజ్జూర్ సహకార సంఘం సీఈఓ సంజీవ్ కుమార్, సిబ్బంది వెంకటేశ్వర్లు గౌడ్, సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీలు మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, మాజీ వైస్ ఎంపీపీ తాళ్ళ రామయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు శ్రీవర్ధన్, తేలే బాపు, మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ, దిగంబర్, గట్టు తిరుపతి గౌడ్, కుమ్మరి తిరుపతి, సామల తిరుపతి, వసీఖాన్, పప్పుల మహేందర్, కొర్తే తిరుపతి, గూడ రాకేష్, సంతోష్, మెరుగు బాపు, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

కోల్‌కత్తా సంఘటనను నిరసిస్తూ ర్యాలీ

- జిల్లాలో నిలిచిన ఓపీ సేవలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కోల్‌కత్తాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాలలో జరిగిన మహిళ వైద్యురాలు హత్యను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్యులు, మెడికోలు, ప్రయివేట్ వైద్యులు ప్రభుత్వ ఆస్పత్రి నుండి వివేకానంద చౌక్, గాంధీ చౌక్, కుమురం భీమ్ చౌక్ మీదుగా కలెక్టరేట్ ముందు నుండి ఆస్పత్రి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ వైద్యాధికారి సిద్ధార్థ మాట్లాడుతూ కోల్‌కత్తాలో జరిగిన సంఘటన యావత్ దేశం సిగ్గుపడేలా ఉందన్నారు. ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందిస్తున్న వైద్యురాలికి ఇంత దారుణమైన సంఘటన జరగడం గోరమన్నారు. నిందితుడిని కాపాడే ప్రయత్నం చేయకుండా వెంటనే ఉరితీయాలన్నారు. ఆదివారం ఉదయం వరకు ఓపీ సేవలు నిలిపివేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు మహేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, లక్ష్మి, ఉషారాణి, అన్సారీ, ఆర్‌ఎంపీల సంఘం జిల్లా నాయకులు రూపునర్ రమేష్, అజయ్ కుమార్, నారాయణ, మధుకర్, శ్రీనివాస్, కెదారిగౌడ్, రవికాంత్, వెంకన్న, అశోక్, శ్రీనివాస్, కనక ప్రభాకర్, పాలక్ రావుతో పాటు అన్ని మండలాల ప్రయివేట్ వైద్యులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : కోల్‌కత్త ఆర్‌జీకార్ మెడికల్ కాలేజీలో మహిళా వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా సిర్పూర్ ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి వైద్య సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోల్‌కత్తలోని ఆర్‌జీకార్ మెడికల్ కాలేజీలో మహిళ వైద్యురాలిని దారుణంగా అత్యాచారం చేసి చంపారన్నారు. నిందితులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకొవడంతో పాటు ఆస్పత్రులలో భద్రత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెడ్‌నర్స్ శ్రీదేవి, ఏఎన్ఎంలు సులోచన, ఎలిజిబెత్ రాణి, విక్టోరియా, ఖమర్జాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-కెరమెరి



పిడుగుపాటుకు గురై ప్రాణాలు కోల్పోయిన చౌదరి రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెన్గురే శ్యాంరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి భార్య సుమిత్రకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని రాష్ట్రం ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన కెలి(బి) గ్రామానికి చెందిన లోబడే నారాయణను పరామర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఇరుకుటుంబాలకు రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ వాడై సోనే రావు, మాలీ సంఘం మండల మాజీ అధ్యక్షుడు వాడై సుభాష్, నాయకులు సెండే సకరాం, మండోరే రామ్ పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కమలాకర్

నవతెలంగాణ-సిర్పూర్(టి)



సిర్పూర్ (టి) ఎస్సైగా కమలాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం కమిషనరేట్‌లో పని చేసిన కమలాకర్ బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన దీకొండ రమేష్ కాగజ్‌నగర్ టౌన్ ఎస్ఐగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, మద్యం, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సరిస్తామన్నమని, మండల ప్రజలు సహకరించాలని కోరారు.

రోడ్లు బాగు చేయాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని రోడ్లు బాగు చేయాలని కోరుతూ మండల యువకులు శనివారం కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ దహెగాం మండలంలో రోడ్లు పూర్తిగా చెడిపోయి గుంతలుగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఏ వైపు నుండి కూడా మెరుగైన వైద్యం కోసం పట్టణాలకు తరలి వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పూర్తిగా లోపించిందని ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో రోడ్లు బాగు చేయించాలని కోరారు. కార్యక్రమంలో యువకులు భీమనాధుల విఘ్నేశ్వర్, రాపర్తి ప్రదీప్, గందె వెంకటేష్, కొండయ్య, గంగాధర్, రాజు, సుమిత్, మల్లేష్, చప్పిడా సంజీవ్, కిరణ్, బాబాజీ పాల్గొన్నారు.



మండల బంద్ ప్రశాంతం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

బంగ్లాదేశ్‌లో ఇటీవల హిందువులపై జరిగిన దాడులకు నిరసనగా హిందూసంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మండల బంద్ ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలోని హనుమాన్ విగ్రహం నుండి మార్కెట్ ఏరియా మీదుగా బంగ్లాదేశ్‌లో హిందువులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సంఘాలు సభ్యులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులు, జైనులు, క్రిస్టియన్లపై రెండు వారాలుగా దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. అవసరమైతే భారత ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలన్నారు. మండల బంద్‌లో సంపూర్ణంగా పాల్గొన్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బంద్ సందర్భంగా పెంచికలపేట ఎస్ఐ కొమురయ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

జిల్లాలో ముందస్తుగా రాఖీ వేడుకలు

- కలెక్టరేట్‌లో చిన్నారుల రక్షాబంధన్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వచ్చే సోమవారం రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని జిల్లాలో ముందస్తుగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిన్నారులు, సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులు కలెక్టర్ వెంకటేష్ ధోత్రేతో పాటు అదనపు కలెక్టర్ దీపక్ తివారి, వివిధ కార్యాలయాల్లోని జిల్లా శాఖ అధికారులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనుబంధానికి ప్రతీక అన్నారు. జిల్లాలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులు పలు శాఖల ఉన్నతాధికారులకు కూడా రక్షాబంధనం చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి భాస్కర్ పాల్గొన్నారు.

సరస్వతి శిశు మందిర్‌లో..

జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్‌లో ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుక నిర్వహించారు. చిన్నారులు ఒకరికొకరు రాఖీ కట్టుకొని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో..

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో షీ టీం నేతృత్వంలో స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ విద్యార్థినులతో రాఖీ కట్టించుకున్నారు. కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ సునీత, సభ్యులు స్వప్న, శ్రీలత, యువజన సంఘం నాయకులు ఆవిడపు తరుణ్, అంజి, సిద్ధార్థ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

- 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని హత్తిని గ్రామంలో గుడుంబా సావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. రెడ్డి శ్రీనివాస్ ఇంటి వద్ద 200 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కందూరి రాజు తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసిన, విక్రయించిన చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. అలా గ్రామాల్లో ఎవరైన చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది రాజ్ కిరణ్, మల్లేష్ ఉన్నారు.

తల్లిదండ్రుల పాత్రే కీలకం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్రే కీలకమని కమ్యూనిటీ మొబిలైజింగ్ కో ఆర్డినేటర్ కటకం మధుకర్ అన్నారు. శనివారం మండలంలోని ఆరెగూడ జెడ్పీఎస్ఎస్, గన్నారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతీ రోజు పిల్లలతో స్వేచ్ఛగా గడుపాలని అన్నారు. పిల్లలకు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చాలన్నారు. పిల్లలకు ఇంటి పనులు అప్పగించడం ద్వారా వారికి బాధ్యత తెలిపిన వారమవుతామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు పర్శ చంద్రశేఖర్ మాట్లాడుతూ పిల్లలతో ఏర్పాటు చేసే సమావేశాలలో ఖచ్చితంగా తల్లిదండ్రులు పాల్గొనాలని సూచించారు. దీని ద్వారా పిల్లల ప్రగతి తల్లిదండ్రులకు అర్థం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు పాపన్నగౌడ్ జయంతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని జయప్రదం చేయాలని గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జయంతి ఉత్సవాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నేడు జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను జిల్లాలోని గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ గౌడ్, మహేష్ గౌడ్, రాము గౌడ్, బుచ్చి రాములు గౌడ్, మధు గౌడ్, వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

వాణిజ్య గదుల కేటాయింపుకు బహిరంగ వేలం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని ఇందిరామార్కెట్‌లో చికెన్ సెంటర్‌ల వెనుకభాగంలో నూతనంగా నిర్మించిన ఆరు వాణిజ్య గదులతో పాటు మటన్ రూంల వద్ద గల ఐదు వాణిజ్య గదులను అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు ఈ నెల 24న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి ఈ నెల 17 నుండి 23వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తుతో పాటు రూ. 25 వేల ధరావత్తును మున్సిపల్ కార్యాలయంలో నగదు లేదా డీడీ రూపేణా చెల్లించాలని సూచించారు. గదులను పొందిన వారు గుడ్‌విల్ కింద రూ. లక్ష (నాన్ రిఫండబుల్) చొప్పున 15 రోజులలో చెల్లించి అగ్రిమెంట్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఒకటో నెంబర్ రూంను ఎస్సీ, రెండో నెంబర్ రూంను ఎస్టీ వారికి రిజర్వ్ చేసినట్లు తెలిపారు. ఇందిరామార్కెట్‌లో కూరగాయలు విక్రయించే వారికి, ఇతర వ్యాపారస్తులకు ప్రాముఖ్యత ఇవ్వబడునని తెలిపారు.

నవతెలంగాణ
మంచిర్యాల
ఆదివారం | ఆగస్టు 18, 2024 | www.navatelangana.com

ఏఓల బాధ్యతల స్వీకరణ


చల్ల ప్రభాకర్

నవతెలంగాణ-కాసిపేట

మండల వ్యవసాయాధికారిగా బదిలీపై వచ్చిన చల్ల ప్రభాకర్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ఏఓగా పని చేసిన దేవులపల్లి వందన మెదిక్ జిల్లాలోని కౌడిపల్లి డివిజన్‌కు పీప ఏడీఏగా బదిలీపై వెళ్లగా లక్షెట్టిపేట మండల ఏఓగా పనిచేసిన ప్రభాకర్ బదిలీపై వచ్చారు.


ఆర్ . శ్రీకాంత్

లక్షెట్టిపేట : మండల నూతన వ్యవసాయ అధికారిగా ఆర్ శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా స్థానిక ఏఓ ప్రభాకర్‌రెడ్డి కాసిపేటకు బదిలీ అయ్యారు. నెన్నెల మండలంలో పనిచేస్తున్న ఆర్ శ్రీకాంత్ లక్షెటిపేటకు బదిలీపై వచ్చారు. శనివారం ఏఓగా ఆయన బాధ్యతలు స్వీకరించారు.

కోదండరాంను కలిసిన ఓయూ జేఏసీ నాయకులు

నవతెలంగాణ-వేమనపల్లి



గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన తెలంగాణ ఉద్యమ రథసారథి, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను శనివారం ఓయూజేఏసీ నాయకులు దుర్గం మల్లేష్ కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన విద్యార్థి సంఘాలను, మేధావి వర్గాలను ఐక్యం చేయడంతో పాటు ఇతర జేఏసీ సంఘాలుగా ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. ఈ పదవి ద్వారా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఒక మంచి పాత్రను పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కలమడుగు గ్రామంలో ఉన్న వివేకానంద ప్రయివేట్ పాఠశాలలో, ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ నిర్వహించారు. బాలికలు బాలురకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో కళాశాలలో ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ జాగరణ సమితి సభ్యులు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సతీశ్ గౌడ్, ఇన్‌చార్జి తిరుపతి వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : పట్టణంలోని లిటిల్ స్టార్ గ్రామర్ స్కూల్‌లో ముందస్తు రాఖీ పండగ నిర్వహించారు. పాఠశాలలోని పిల్లలందరూ ఒకరికొకరు రాఖీలు కట్టుకొని రాఖీ పండుగ శుభకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంతపురి కిషోర్ కుమార్ మాట్లాడుతూ రాఖీ పండగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మినుములు శ్రీనివాస్, మొహమ్మద్ హమీద్ పాల్గొన్నారు.

కాసిపేట : మండలంలోని దేవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు రాఖీ పండగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయురాల్లు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాథోడ్ రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ



నవతెలంగాణ-వేమనపల్లి

ఇన్ఫోసిస్ స్వచ్ఛంద సంస్థ వారి సహాయంతో శనివారం నీల్వాయి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదువుతున్న189 మంది అలాగే ఎంపీపీఎస్ 78 మందికి, ఎంపీపీఎస్ క్యాతనపల్లి పాఠశాలలో 27మంది, యూపీఎస్ కళ్మలపేట పాఠశాలలో 40 మంది విద్యార్థిని, విద్యార్థులకు బ్యాగులను మాజీ జడ్పీటీసీ ఆర్.సంతోష్ కుమార్, ఎంఈఓ తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్.సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ స్వచ్ఛంధ సంస్థలో పని చేస్తున్న వంశీ, ఆదిత్య కృష్ణ, సుమంత్, యశ్వంత్, హర్ష చొరవతో ఈ కార్యక్రమం నిర్వహించామని విద్యార్థులు అందరూ బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగి మీరు కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అలాగే నీల్వాయి హై స్కూల్‌లో ఎమ్మెల్యే చొరవతో త్వరలోనే తాగు నీరుకు సంబంధించి ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. పాఠశాలలకు 334 బ్యాగ్‌లు అందించిన ఇన్ఫోసిస్ స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాలి మధు, తిరుపతి రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు గిరిధర్ రెడ్డి, శంకర్, సునీల్, లక్ష్మి, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



నవతెలంగాణ-జన్నారం

విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రభంజనం డిమాండ్ చేశారు. శనివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మరుగుదొడ్లు వాటర్ సమస్య కొన్ని పాఠశాలలో ఉందని వెంటనే వాటి పరిష్కారానికి పూనుకోవాలని ఎంఈఓ డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలకు ప్రహరి గోడలు లేవని వీటివల్ల ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఆటంకాలు కలుగుతాయని వెంటనే ప్రహరీ గోడలు నిర్మించాల్సిందిగా డిమాండ్ చేశారు. విద్య ప్రాథమిక హక్కు అని, ఉచిత నిర్బంధ విద్యను ప్రవేశపెట్టవలసిందిగా ఎంఈఓ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు ఏకుల వర్షన్, మధుకర్, ప్రశాంత్, ప్రభాకర్, వినయ్ పాల్గొన్నారు.

జ్వరంతో మహిళ మృతి

నవతెలంగాణ-హాజీపూర్



మండలంలోని చంద్రపూర్ గ్రామంలో వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ మహిళ శనివారం మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చెన్న లక్ష్మి(50) కూలీ పని చేసుకునే మహిళ వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ లక్షెట్టిపేట్‌లోని ఓ ప్రయివేట్ వైద్యుని వద్ద పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాడు. శుక్రవారం జ్వరం ఎక్కువ కావడంతో నమ్నూరు గ్రామానికి చెందిన ప్రయివేట్ వైద్యుని వద్ద చికిత్స తీసుకుంటున్న క్రమంలో ఫిడ్స్ రావడంతో హుటాహుటిన మంచిర్యాలలోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు.

ఆనాడే చరిత్ర మార్చిన వీరుడు

మొగల్ సామ్రాజ్యంలో ప్రభువుల అండదండలు చూసుకుని అరాచకాలకు పాల్పడుతున్న జమీందార్లు, జాగీర్దార్ల పెత్తనానికి ఫుల్‌స్టాప్ పెట్టి.. అట్టడుగువర్గాల మనుగడ కోసం తనకు తెలియకుండానే కత్తి పట్టిన సర్దార్ సర్వాయి పాపన్న ఆ తర్వాత చరిత్రనే తిరగరాశాడు. పాపన్న 1650 ఆగస్టు 18న రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో జన్మించారు. తండ్రి చిన్నతనంలోనే మతిచెందగా తల్లి సర్వమ్మ అన్నీతానై పెంచింది. పాపన్న కల్లుగీత వత్తిని కొనసాగిస్తూ యుక్త వయస్సులో భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల దాష్టీకాలను ఎదిరించి పోరుబాట పట్టాడు. కాకతీయుల పాలన ముగిసిన 300 ఏళ్ల తర్వాత 1650 నుంచి 1709 వరకు పాపన్న ప్రస్థానం ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. ఆంగ్లేయులు మనదేశంపై కన్నేయడం కన్నా ముందే.. సామ్రాజ్య కాంక్షతో దేశాన్ని.. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న కొందరు పాలకుల అరాచకాన్ని ఎదిరించి తానే సొంతంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్న యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆగస్టు 18 ఆయన జయంతిపై ప్రత్యేక కథనం..

- అణగారిన వర్గాలకు అండగా నిలిచిన యోధుడు
- మూడు శతాబ్దాలుగా వెలుగులోకి రాని వీరగాథ
- నేడు అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి



నవతెలంగాణ-జన్నారం

ఒకప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా.. ప్రస్తుతం జనగాం జిల్లాలో ఉన్న రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్. సర్దార్ సర్వాయి పాపన్న సొంత గ్రామం గౌడ కులంలో పుట్టిన పాపన్న చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. తల్లి సర్వమ్మ అన్నీ తానై అతడిని పెంచి పెద్దచేసింది. చిన్నతనం నుంచే జమీందార్లు, దొరల అరాచకాలను చూస్తూ పెరిగిన సర్వాయి పాపన్నలో సహజంగానే రాచరికపు వ్యవస్థపై వ్యతిరేకత కూడా పెరుగుతూ వచ్చింది. తల్లి కోరిక మేరకు గౌడ కుల వృత్తిని చేపట్టిన సర్వాయి పాపన్నకు దొరల చేతుల్లో, మొగల్ సామ్రాజ్య సైనికుల చేతిలో ఎదుర్కొన్న అవమానాలు వారిపై ఉన్న వ్యతిరేకభావాన్ని మరింత పెరిగేలా చేశాయి. తన స్నేహితులైన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీర్ సాహేబ్‌లతో కలిసి తమ చుట్టూ జరుగుతున్న అన్యాయాలు, అరాచకాల గురించి వివరించి వారిలో చైతన్యం రగిల్చాడు.

దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి

17న శతాబ్దంలో..అంటే..అప్పటికి ఆంగ్లేయులు ఇంకా భారతదేశంపై కన్నేయడం కన్నా ముందు.. సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని.. మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న. తెలంగాణ గల్లీ నుంచి ఢిల్లీ వరకూ గడగడలాడించిన ఆయన బహుజనుల నుంచి భారీ మద్దతు కూడగట్టుకున్నాడు. సర్వాయి పాపన్నకు అనుకోకుండానే ఒకరోజు ఊహించని ఘటన ఎదురైంది. గ్రామాల్లో శిస్తులు వసూలు చేసుకుని గోల్కొండ కోటకు తిరిగి వెళ్తున్న సైనికులు.. సర్వాయి పాపన్న కల్లు గీసే తాటి చెట్ల వద్ద ఆగి ఎప్పటిలాగే ఎలాంటి రుసుము ఇవ్వకుండా కల్లు సేవించారు. అదే సమయంలో తన స్నేహితుడిపై దాడి చేశారు. ఆ దాడిని అడ్డుకున్న పాపన్న అక్కడికక్కడే ఆ సైనికుడి మెడ నరికేశాడు. తనపై దాడికి దిగిన మిగిలిన సైనికుల పనిపట్టి ఆ సైనికులు వసూలు చేసిన శిస్తును తిరిగి అక్కడి గ్రామాల్లో పేదలకు పంచిపెట్టడంతో సర్వాయి పాపన్న ఉద్యమం మొదలైంది.

సామ్రాజ్యాన్ని స్థాపించుకున్న సామాన్యుడు

రాజ వంశానికి చెందినవాడు కాదు.. రాజుల అండదండలు లేవు.. కానీ అతి సామాన్యుడైన సర్వాయి పాపన్న తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని స్థాపించుకున్న వీరుడు. అంతకన్నా ముందుగా ప్రజలను దోచుకుతింటున్న పెత్తందార్ల పనిపట్టాడు. జమిందార్లు, దొరలు దోచుకున్న సొమ్మును తిరిగి దోచుకుని ప్రజలకు పంచుతూ.. మరోవైపు ఆయుధాలు సమకూర్చుకున్నాడు. తాను పుట్టి పెరిగిన ఖిలాషాపురంలోనే ఒక పెద్ద శత్రుదుర్భేద్యమైన దుర్గాన్ని నిర్మించాడు. అక్కడి నుంచే తన రాజ పాలన ఆరంభించాడు. తన సైన్యాన్ని వెంటేసుకుని వెళ్లి చిన్న చిన్న సంస్థానాలు, దొరల గడీలపై దాడులు చేసి వాటిని ఆక్రమించుకున్నాడు. రాజ కుటుంబంలో పుట్టకపోయినా.. రాజనీతిని ప్రదర్శిస్తూ పేదోళ్లకు రాజయ్యాడు. అరాచకుల సింహస్వప్నంగా మారాడు.

సర్వాయి పాపన్న చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియాలి

గాజుల ముకేశ్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



పాపన్న గౌడ్ తన పరిధిలో సామాజిక న్యాయాన్ని సమర్థిస్తూ అనేక ప్రశంసనీయమైన చర్యలను చేపట్టారు. ముఖ్యంగా, అతను ఎల్లమ్మపై ఉన్న ప్రగాఢ భక్తి కారణంగా తాటి కొండలో చెక్ డ్యామ్‌ను నిర్మించాడు. అదేవిధంగా హుజూరాబాద్‌లో శాశ్వతమైన ఎల్లమ్మ ఆలయాన్ని నిర్మించాడు. ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవిత చరిత్రను విద్యార్థులు చదువుకునేలా పాఠ్యాంశంలో చేర్చాలి. పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయడమే కాకుండా పార్లమెంట్ లో చిత్రపటాన్ని పెట్టాలి. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. సర్వాయి పాపన్న ఆనాడు పాలించిన కోటలను పర్యటక ప్రాంతాలుగా ఏర్పాటు చేయాలి. ఆయన వీరత్వాన్ని గుర్తించి లండన్ మ్యూజియంలో పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మన దేశంలో ఆయన స్మారక చిహ్నంగా ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం దురదష్టకరం.

గిరిజన, గిరిజనేతరులకు పోడు పట్టాలివ్వాలి

- టైగర్ జోన్ పరిధిలో భారీ వాహనాలకు అనుమతులివ్వాలి
- గిరి వికాసం కింద చేపట్టిన బావులకు త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలి
- అటవీ శాఖ మంత్రి జూమ్ మీడిటింగ్‌లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



నవతెలంగాణ-జన్నారం

అటవీ భూముల్లో సాగు చేసుకొంటున్న గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలు ఇవ్వాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఎమ్మెల్యే పాల్గొని నియోజకవర్గంలో నెలకొని ఉన్న అటవీ శాఖ సమస్యలను మంత్రికి వివరించారు. గిరిజనుల పోడు భూముల సమస్య ఇంకా పరిష్కారం కాలేదని, అనేక మంది గిరిజన రైతులకు పోడు పట్టాలు అందలేదని వివరించారు. గిరిజనేతర రైతులు కూడ అటవీ భూముల్లో సాగులో ఉన్నారని వారికీ కూడ పోడు పట్టాలు ఇచ్చే విషయంలో సాధ్య సాధ్యలను పరిశీలించాలని కోరారు. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో భారీ వాహనాల ప్రవేశాన్ని నిషేదించారని దీంతో వ్యాపార, వాణిజ్య రంగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భారీ వాహనాలను అనుమంతిచక పోవడంతో సరుకులు తరలింపులో వ్యాపారాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజా అవసరాల దృష్ట్యా మంచిర్యాల నుంచి నిర్మల్ వరకు, ఉట్నూర్ నుంచి మంచిర్యాల వరకు భారీ వాహనాల ప్రవేశానికి ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. అటవీ ప్రాంతంలో ఉన్న మిద్దె చింత, ధర్మాజీపేట్, రాగిదుబ్బ గ్రామాలలో విద్యుత్ సౌకర్యం లేక చీకట్లో మగ్గుతున్నాయని, ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు ప్రయత్నిస్తే అటవీ శాఖ అధికారులు అడ్డుకొంటున్నారని, ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించి ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం అందే విధంగా అటవీ శాఖ సహకరించాలని కోరారు. గిరివికాసం పథకం కింద గిరిజన రైతులకు వ్యవసాయ బావులు అందించామని కానీ ఇంతవరకు త్రీ పేస్ కరెంట్ ఇవ్వకపోవడంతో వ్యవసాయ బావులు నిరూపయోగంగా మారాయని వ్యవసాయ బావుల్లో పుష్కళంగా నీరున్న కరెంట్ లేకపోవడంతో బావుల నీరు వ్యవసాయానికి మళ్లించుకోలేక పోతున్నారని వారికి త్రిపేస్ కరెంట్ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ జూమ్ మీటింగ్‌లో పంచాయతీ రాజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కతో పాటు ఎమ్మెల్యేలు, కలెక్టర్ లు, అటవీ శాఖ ఉన్నతధికారులు పాల్గొన్నారు.

మహిళలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-జన్నారం

బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంటు నాయకురాలు ఆత్రం సుగుణ డిమాండ్ చేశారు. శనివారం జన్నారం పట్టణంలో ఆమె ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందన్నారు. ఆ పథకంపై మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. మహిళలను కించపరిచేలా మాట్లాడిన కేటీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు. తను ఈ రోజు దండేపల్లి మండలంలోని తాళ్లపేట స్టేజి నుంచి, జన్నారం వరకు బస్సులో ప్రయాణించానని,



బస్సులో పలువురు మహిళలతో మాట్లాడానన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆర్టీసీలో సుఖ ప్రయాణం సాగుతుందని ఆ మహిళలు తెలిపినట్లు వివరించారు. మహిళల పట్లకేటీఆర్ అలా మాట్లాడటం సమంజసం కాదన్నారు.

ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటాం

ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటామని, రుణమాఫీ విషయంలో, రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని ఆమె అన్నారు. రైతుల మేలు కోసమే ప్రభుత్వం మూడు విడతలలో రుణమాఫీ చేసిందని, ప్రతి రైతుకు తప్పనిసరిగా రుణమాఫీ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ముసాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మిక్కిలినేని రాజశేఖర్, ఇసాక్, మత్స్య శంకరయ్య షాకీర్ అలీ, అరె సిరీస్, కంప సుధీర్, అన్నే కాంతామని, లక్ష్మి, సత్తన్న, ఈర్నాల గంగన్న పాల్గొన్నారు.

రుణమాఫీ కాలేదని రైతు ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-జన్నారం

మూడో విడత రుణమాఫీ అయినప్పటికీ, తనకు రుణమాఫీ కాలేదని మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన ఒక రైతు, మందు డబ్బాతో ఆత్మయత్నానికి పాల్పడ్డ సంఘటన మండలంలోని కవ్వాల్ గ్రామంలో లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే కవ్వాల్ గ్రామానికి చెందిన జక్కుల లచ్చన్నకు, బ్యాంకులో రూ. రెండు లక్షల 40,000 రుణంతీసుకున్నాడు. ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడంతో, ఆ రుణమాఫీలో అతనికి ఏమాత్రం రుణమాఫీ కాలేదని, మనస్థాపానికి గురై శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన పక్కనే ఉన్న మరో రైతు గుడ్ల బుచ్చన్న మందు డబ్బాని లాక్కున్నాడు. గ్రామంలో మొత్తం సుమారు 80 మందికి పైగా రుణమాఫీ కాలేదని, రైతులు ఆందోళన చెందుతున్నారు. కవ్వాల్ గ్రామం ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ, ఆ గ్రామంలో కొంతమంది రైతులకు పట్టాలు ఉన్నాయన్నారు. వారికి కూడా రుణమాఫీ కాలేదని రైతులు లబోదిబోమంటున్నారు. ఈ విషయంపై కవ్వాల్ క్లస్టర్ ఏఈఓ అక్రమ్ ఖాన్ వివరణ కోరగా, ప్రస్తుతం ఒకటి రెండు మూడు దశలలో, రూ.రెండు లక్షల వరకు మాత్రమే రుణమాఫీ జరిగిందని రెండు లక్షల పైన రుణం ఉన్న రైతులకు ప్రభుత్వ జీఓ ప్రకారం నిర్ణయం ఉంటుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్



నవతెలంగాణ-నస్పూర్

శాంతిభద్రతల పరిరక్షణకే కాంటాక్ట్ కమ్యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ తెలిపారు. శనివారం శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణ కాలనిలో శ్రీరాంపూర్ సర్కిల్ సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి సింగరేణి క్వార్టర్స్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, గ్రామంలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనిలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్‌లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. నెంబర్ ప్లేట్ సరిగా లేని 30 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ఐ లక్ష్మీప్రసన్న, జైపూర్ ఎస్ఐ నాగరాజు, భీమారం ఎస్ఐ రాములు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ఏఐటీయూసీదే కీలక పాత్ర



నవతెలంగాణ-నస్పూర్

కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) ముందుంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, మస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా అన్నారు. శనివారం ఆర్కే-6 గనిలో కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గని మేనేజర్‌ను కలిసి వారి సమస్యలను వివరించి పరిష్కారించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్కే-6 గనిలో యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి సాధించినప్పటికీ కార్మికులకు ఇన్సెంటివ్ రావడంలేదని అన్నారు. ఏవైనా లోపాలు ఉంటే యాజమాన్యం వెంటనే సరిచేసి కార్మికులకు ఇన్సెంటివ్ వచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇటీవలే యాజమాన్యం ఎంప్లాయి పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టం అనే వెబ్‌సైట్‌ను యాజమాన్యం కార్మికులకు అందుబాటులో ఉండే విధంగా ఎంప్లాయ్ పోర్టల్‌ను అందుబాటులో ఉంచిందని దీనిని కార్మికుని ఎంప్లాయి కోడ్, మొబైల్ నెంబర్ ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి సంఘం సదానందం, సంయుక్త కార్యదర్శి కారుకూరి నగేష్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు బాలసాని లక్ష్మణ్, చిలుక రామచందర్, సాయిబాబా, అడ్డు శ్రీనివాస్, సురేష్, బీరయ్య సంతోష్, రియాజ్ పాల్గొన్నారు.

నకిలీ రిపోర్టర్ అరెస్టు

నవతెలంగాణ-జన్నారం

నెన్నెల మండలానికి చెందిన నకిలీ రిపోర్టర్ రత్నం తిరుపతిని అరెస్టు చేసినట్లు లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్, జన్నారం ఎస్ఐ రాజ వర్ధన్ తెలిపారు. ప్రజాతంత్ర స్టాఫ్ రిపోర్టర్ అని చెప్పి తిరుపతి జన్నారంకు చెందిన జయారాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెడ్ మాస్టర్ మధుసూదన్‌కు ఫోన్ చేసి రూ.5000 డిమాండ్ చేసినట్టు తెలిపారు.

సీసీ కెమెరాలు, రోడ్డు భద్రతపై అవగాహన



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని మలక్ చించోలి గ్రామంలో శనివారం ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు, రోడ్డు భద్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. నేరాలు నియంత్రించడంలో సీసీ కెమెరాల ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. రాబోయే గణేష్ ఉత్సవాలు, సర్పంచ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గుండ సురేష్(35) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించగా అంతిమ యాత్రలో కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. అంతక ముందు సురేష్ పార్థీవ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంభ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సురేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పేద కుటుంబంలో జన్మించిన సురేష్ కాంగ్రెస్‌లో క్రియాశీల కార్యకర్తగా పనిచేశారని, గ్రామంలో అందరినీ పలకరిస్తూ కలుపుగోలుగా ఉండేవాడని, ఆయన మృతి బాధాకరమని సుగుణక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కనక వెంకటస్వామి, గుగ్లావత్ రవి, రాందాస్, గోల్కొండ రాజన్న, గుండ నర్సయ్య, కోవ శాంతయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి



నవతెలంగాణ-తాంసి

విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడకుండా ఉపాధ్యాయులను నియమించాలని పొన్నారి గ్రామస్తులు శనివారం ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అశోక్ మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు రత్నప్రభ, ఉపాధ్యాయురాలు వినిత ఈనెల 31న ఉద్యోగ విరమణ పొందుతున్నారు. బదిలీల్లో భాగంగా కేటాయించిన మరో ఉపాధ్యాయుడు పొచ్చన్న ఇప్పటివరకు పాఠశాలలో జాయిన్ కాలేదన్నారు. దీంతో విద్యార్థుల చదువులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఉద్యోగ విరమణ పొందుతున్న వారి స్థానం ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. దీనికి స్పందించిన ఎంఈఓ సమస్యను డీఈఓ దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయులను కేటాయించే విధంగా చూస్తామని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పోషకులు వెంకటరమణ, రఘు, చంద్రయ్య, కంతేశ్వర్, కవిత ఉన్నారు.

అధికారుల పని తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే

- గైర్హాజరైన అధికారులపై ఆగ్రహం



నవతెలంగాణ-కుభీర్

గత ప్రభుత్వంలో మాదిరిగా ప్రస్తుతం నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అధికారులను హెచ్చరించారు. శనివారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను సభ మందిరంలో చదివి వినిపించారు. ఏఓ వికర్ హైమద్ మాట్లాడుతుండగా కొందరు రైతులు కల్పించుకొని గ్రామస్థాయి ఏఈఓలు ఇష్ట రీతిలో గ్రామంలోనే కూర్చుని పంట నమోదు చేయడం వల్ల చాలా మంది రైతులు నష్టపోతున్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నమోదు చేస్తే రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఏఈఓలు చేసిన తప్పిదం వల్ల రబీ సీజన్‌లో జొన్న పంటను చాలా మంది దళారులు మహారాష్ట్ర నుంచి తెచ్చి మన మార్కెట్‌లో విక్రయించారని అన్నారు. రికార్డు స్థాయిలో జొన్న పంట మార్కెట్‌కు రావడంతో అసలైన రైతులకు తీవ్ర నష్టం వట్టిలిందని మండల వ్యవసాయ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా విద్యుత్‌శాఖ ఏఈ సమావేశానికి హాజరు కాకా కింద స్థాయి అధికారికి పంపడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసి ఎంపీడీఓ మోహన్ సింగ్‌కు ఏఈకి నోటీసు ఇవ్వాలని సూచించారు. దీంతో పాటు ఉపాధిహామీలో రూ.8కోట్ల 46లక్షలతో మండలంలో వివిధ గ్రామాల్లో పలు రకాల పనులు చెపట్టడం జరిగిందని ఉపాధిహామీ ఏపీఓ హరిలాల్ తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో బాధపడి వివిధ ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న 38 మందికి సీఎంఆర్ఎఫ్ రూ.13లక్షల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం బెల్గాం గ్రామంలో ఇటీవల పాము కాటుతో మృతి చెందిన బాలుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏశాల దత్తాత్రి, పైడిపెల్లి గంగాధర్, మాజీ జెడ్పీటీసీ రేఖ మోహన్, మాజీ ఎంపీపీ రాథోడ్ శంకర్, బోర్డ్ డైరెక్టర్ గంగా శేఖర్, ఎంపీడీఓ మోహన్‌సింగ్, తహసీల్దార్ సోము, ఎంఈఓ చంద్రకాంత్, వ్యవసాయాధికారి వికర్ హైమద్, మండల అధికారులు నాయకులు, లబ్ధిదారులు ఉన్నారు.

సహకార సంఘం రికార్డులు సీజ్

నవతెలంగాణ-బోథ్



మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయ రికార్డులను కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అధికారి అరుణ రికార్డులను శనివారం పరిశీలించారు. 29 డిసెంబర్ 2023న మహాజన, సాధన సమావేశాలు నిర్వహించడం లేదని, కోఆపరేటివ్ డైరెక్టర్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు మేరకు శనివారం అధికారి రికార్డులను పరిశీలించారు. కోఆపరేటివ్ చైర్మెన్ గత తొమ్మిది నెలల నుంచి సమావేశాలు నిర్వహించకపోవడంతో రికార్డులు పరిశీలించి, సీజ్ చేసినట్టు తెలిపారు. అలాగే ఈ రికార్డులను జిల్లా ఉన్నత అధికారులకు అప్పజెప్పడం జరుగుతుందని తెలిపారు. తదుపరి విచారణ నిర్వహించి, రైతులకు న్యాయం చేసే విధంగా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో సీఈఓ గోలి స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్లు గొల్ల రాజు, చెట్ల ఉమేష్, లోలపు పోశెట్టి, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-లోకేశ్వరం



మండల కేంద్రంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, మండల పరిషత్ పాఠశాలలను శనివారం ఎంపీడీఓ సోలమన్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై ఏర్పడిన గుంతలను సిబ్బందితో కలిసి పూడ్చేయించారు.

వైద్యులకు రక్షణ కల్పించాలని నిరసన ర్యాలీలు

నవతెలంగాణ-మంచిర్యాల

కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య కేసులో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు వైద్య సేవలు నిలిపి వేసి శనివారం నిరసన తెలిపారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రమణ ఆధ్వర్యంలో వైద్యులు, జూనియర్ వైద్యులు, స్టాఫ్ నర్సులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ మెడికల్ కళాశాలలో జరిగిన ఘటన ప్రపంచానికే ఒక చీకటి రోజు అన్నారు, పెద్దలను కాపాడేందుకే అక్కడి ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలో వైద్యులకు, నర్సింగ్ స్టాపుకు ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. ఈ ర్యాలీలో వైద్యులు డీఆర్ మూర్తి, ఎన్ మల్లేష్, కుమార్ చేతన్, శ్రీనివాస్, మహిళా వైద్యురాళు సమత, రాఘవరావు, స్వరూప, అన్నపూర్ణ పాల్గొన్నారు.



మంచిర్యాలలో..



మందమర్రిలో..

జన్నారం : తమకు రక్షణ కల్పించాలని కోరుతూ జన్నారం ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే వైద్యులు, సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. కోల్‌కతాలోని జూనియర్ డాక్టర్‌పై జరిగిన అఘాయిత్యానికి నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా శనివారం జన్నారం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో నిరసన తెలిపారు. వైద్య సిబ్బందిపై అఘాయిత్యాలను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. హెల్త్ సూపర్‌వైజర్ కమలాకర్, పోషన్న, జంగమ్మ పాల్గొన్నారు.

మందమర్రి : కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక వైద్యులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మదర్ థెరిసా పాఠశాల డైరెక్టర్ ఎన్జీఓ భువనేశ్వరి మాట్లాడుతూ కలకత్తాలో వైద్యురాలుపై జరిగిన సంఘటన మానవాళికే మచ్చ అని పేర్కొన్నారు. విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా డాక్టర్ పట్ల అనుచితంగా ప్రవర్తించడమే కాక అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

లక్షెట్టిపేట : ప్రాణాలను కాపాడే వైద్యులకే రక్షణ లేకుండా పోతోందని లక్షెట్టిపేట ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం హత్య సంఘటనను నిరసిస్తూ పట్టణంలో వైద్యులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ప్రభుత్వ వైద్యులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వైద్యులపై దాడులు పెరుగుతున్నాయని వీటిని అరికట్టడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోల్‌కతా ఘటనకు కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పవిత్ర, సలీం, శ్రావణ్ గౌడ్, సుదర్శన్, అజయ్, ప్రమోద్, విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.



లక్షెట్టిపేటలో..

ఆశాలపై అధికారుల వేధింపులు అరికట్టాలి

నవతెలంగాణ-నస్పూర్



ఆశాలపై జరుగుతున్న అధికారుల వేధింపులను అరికట్టాలని ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి అన్నారు. శనివారం ఆశా కార్యకర్తలు కలెక్టరేట్ డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఆశాలపై అధికారుల వేధింపులు తీవ్రంగా ఉన్నాయని, ఇటీవల బెల్లంపల్లిలో మధు అనే సూపర్‌వైజర్ సమ్మక్క అనే ఆశా వర్కర్‌ను గత కొన్ని నెలల నుంచి వేధింపులకు గురి చేయడం, దానివల్ల ఆశా వర్కర్ అనారోగ్యంతో ఆసుపత్రిపాలైందన్నారు. ఈ విషయంపై గత వారంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించినా జిల్లా అధికారులు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి, ఆశా యూనియన్ రాష్ట్ర కోశాధికారి గంగమణి, నిర్మల్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సుజాత, కుమురంభీం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్వరూప, పద్మ, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షురాలు శోభ, మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఎస్ శోభ, సరోజ పద్మ, కవిత, భాగ్య, లీల, స్రవంతి, సువర్ణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జి ప్రకాష్, సభ్యులు జి ప్రకాష్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-లోకేశ్వరం



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ రాజేందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యురాలు తేజస్వినికి సూచించారు. అనంతరం సిబ్బందితో కలిసి శ్రమదానం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రం చుట్టూ పక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సోలమన్ రాజ్, సూపరింటెండెంట్ వెంకట రమేష్, పంచాయతీ కార్యదర్శి గంధం వినయ్ సాయి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 329 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Jadhav Jyotsna Devi& Others ....Opponents

TO

OP.No: 03. Rathod Jeevan, S/o: Thavuru Naik, Age: 36 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1355720, O/o. Govt. TWPS, Tummalpad, Md; Sirikonda, Dist. Adilabad, R/o: H.No. 11-135/1, Wagaithanda, Mdl; Indervelly, Dist. Adilabad.
OP.No: 07. Rupavath Pooja, W/o. Kailas, Age: 29 Years, R/o: H.No. 1-1, Thummalpad, Indervelly, Dist. Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on:**31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 321 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Jakkula Srinivas& Others ....Opponents

TO

OP.No: 02. Nandimela Haricharan, S/o. Bhagawandlu, Age: 39 Years, Occ; School Asst., Employee code; 1349210, O/o. Govt. High school, Vidyanagar, Adilabad, R/o: H.No. 8-105/1, New housing board colony, Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on:**31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 324 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Bodige Karthik& Others ....Opponents

TO.

OP.No: 01. Bodige Karthik, S/o. Rajeshwar, Age: 34 Years, Occu: Veterinary Asst., Employee code; 0139550, O/o. Veterinary Asst. Surgeon, Veterinary Dispensary, Sonala, Mdl; Boath, R/o: H.No. 2-151, Vill; Gerjam, Mdl; Ichoda, Dist.Adilabad.
OP.No: 03. Durshetti Tirupathi, S/o. Mallaiah, Age: 43 Years, Occu: Police Constable-3065, Employee code; 1351240, O/o. Station House Officer, PS Traffic, Adilabad, R/o: H.No. 11-314, Ramakrishna colony, Dasnapur, Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **31-08-2024** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 322 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Bondla Krishna Reddy& Others ....Opponents

TO.

OP.No: 01. Bondla Krishna Reddy, S/o. Narayana Reddy, Age: 46 Years, Occ; Private employee, R/o: H.No. 5-3/1, Dhannur (B), Dhannur (Buzurg), Dist. Adilabad.
OP.No: 02.Chiluka Pochanna, S/o. Poshetty, Age: 47 Years, Occ; Language Pandit, Employee code; 1349755, O/o. ZPSS Ankoli, Dist.Adilabad, R/o: H.No. 4-76, Jainath, Dist. Adilabad.
OP.No: 03. Gedam Devidas, S/o. Madhav, Age: 35 Years, Occ; Hindi Pandit, Employee code; 1354566, O/o. ZPSS Boys,Jannaram, Dist. Mancherial, R/o: H.No. 5-93, Pippalagaon, Jainath, Dist. Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 320 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Buranapalli Vikas& Others ....Opponents

TO.

OP.No: 01. Buranapalli Vikas, S/o. Ganesh, Age: 36 Years, Occ; Business, R/o: H.No. 8-87, Ramnagar, Indervelly, Dist. Adilabad.
OP.No: 03. Ade Thirupathi, S/o. Deva, Age: 42 Years, Occ; Senior Assistant, Employee code; 1313607, O/o. Medical Officer, PHC Indervelly, Dist.Adilabad, R/o: H.No. 1-136, Malangi thanda, Kothapally H, Mdl; Narnoor, Dist.Adilabad.
OP.No: 05. Jadhav Vilas, S/o. Devidas, Age: 51 Years, Occ; Head Master, Employee ID; 1346640, O/o. Govt. A.H.S. Hasnnapur, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No. 2-14/2, Pulimadgu, Mdl; Utnoor, Dist. Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 330 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Mohammad Shoukat Ali& Others ....Opponents

TO

OP.No: 05. Syed Sabeer, S/o. Syed Sadiq, Age: 50 Years, Occ; Junior Assistant, Employee code; 1348292, O/o. Medical Officer, P.H.C. Sayeedapur, Mdl; Bela, R/o: H.No. 7-3-80, Tatiguda, Dist. Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 326 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Nomula Chaithanya& Others ....Opponents

TO

OP.No: 01. Nomula Chaithanya, W/o: Narsa Reddy, Age: 38 Years, Occu: Business, R/o: H.No. 3-157, Ramnagar, Adilabad.
OP.No: 02. Nomula Narsa Reddy, S/o: Narayana Reddy, Age: 44 Years, Occu: Pvt. employee, R/o: H.No. 6-47/1, Vill; Kowtha (B), Mdl; Boath, Dist. Adilabad.
OP.No: 03. Chinthalapelly Chandrakiran Reddy, S/o: Linga Reddy, Age: 48 Years, Occu: School Assistant, Employee code; 1338803, O/o. ZPHS Talamadri, Mdl; Echoda, Dist. Adilabad, R/o: H.No. 5-12, Kowtha (B), Boath, Dist. Adilabad.
OP.No: 06. Kallem Mahesh Reddy, S/o: Linga Reddy, Age: 45 Years, Occu: Sub Post Master, Employee ID; 10127437, O/o. Post Office, Sriramsagar, Pochampad, R/o: H.No. 1-3-155/21/F308, Divya residency, Divya nagar, Nirmal.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 316 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Rathod Mangu& Others ....Opponents

TO.

OP.No: 01. Rathod Mangu, S/o. Amru, Age: 56 Years, Occ; School Assistant, Employee code; 1346572, O/o. Govt. A.H.S. Kanchanpally, Mdl; Lingapur, Dist. Kumrambheem (Asf), R/o: H.No. 2-5/6, Near IB Area, Utnoor, Dist. Adilabad.
OP.No: 03. Gedam Nago Rao, S/o. Yenku, Age: 57 Years, Occ; Secodary Grede Teacher, Employee ID; 1346243, O/o. Govt. A.H.S. Kanchanpally, Mdl; Lingapur, Dist. Kumrambheem (Asf), R/o: H.No. 1-49, Mahagaon, Sirpur (U), Dist. Kumrambheem (Asf).
OP.No: 04. Jadhav Noor Singh, S/o: Gangaram, Age: 55 Years, Occu: MPHS (M), O/o. Medical Officer, Primary Health Centre, Danthanpally, Dist. Adilabad, R/o: H.No. 1-20, Kothapally H, Narnoor, Dist. Adilabad.
OP.No: 05. Rathod Jayaram, S/o. Bhagwan, Age: 43 Years, Occ; Language Pandit, Employee code; 1307469, O/o. Govt. ZPSS Kerameri, Mdl; Kerameri, Dist. Kumrambheem (Asf), R/o: H.No. 1-13/1, Mahagoan, Narnoor, Dist. Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 327 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Maskari Pothanna& Others ....Opponents

TO

OP.No: 01. Maskari Pothanna, S/o. Bhumanna, Age: 43 Years, Occ; Business, R/o: H.No. 1-83/1, Wanwat, Dist.Adilabad.
OP.No: 02. Kotnak Kosha Rao, S/o. Lachu, Age: 55 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346685, O/o. Govt. Ashram High School (Girls), Chinchughat, Dist.Adilabd, R/o:Plot No. 69, Manipur colony, Opp; South park, Adilabad.
OP.No: 04. Gadpale Rahul, S/o: Shankar, Age: 39Yeras, Occu: Medical Officer, Employee code; 0139584, O/o. Medical Officer, PHC Talamadugu, Dist.Adilabad, R/o: H-No: 4-49, Vill; Rajura, Mdl; Kubeer, Dist. Nirmal.
OP.No: 06. Atla Narotham Reddy, S/o. Narayana REddy, Age: 41 Years, Occ; Business, R/o: H.No. 2-27, Mavala, Dist.Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 325 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Jadhav Avinash Nayak& Others ....Opponents

TO

OP.No: 01. Jadhav Avinash Nayak, S/o. Babulal, Age: 34 Years, Occ; Contract employee, R/o: H.No. 1-143, Malangi, Kothapalli, Narnoor, Dist. Adilabad.
OP.No: 02. Jadhav Sathyapal, S/o: Uttam, Age: 40 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1347020, O/o. ZPSS Salewada-K, Utnoor, Dist. Adilabad, R/o: H.No. 14-113/9, Vidyanagar, Old Utnoor, Dist. Adilabad.
OP.No: 03. Ade Chandrakanth, S/o: Devu, Age: 37 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1355616, O/o. Govt. Ashram high school,Jhari, Mdl; Gudiguda, Dist. Adilabad, R/o: H.No. 1-43, Malangi thanda, Narnoor, Dist. Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 319 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Jadhav Ravinder& Others ....Opponents

TO.

OP.No: 01. Jadhav Ravinder, S/o. Vagu, Age: 55 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346528, O/o. Govt. T.W.P.S. Marapaguda, Dist. Adilabad, R/o: H.No. 2-11, Nagalkonda, Mdl; Narnoor, Dist. Adilabad.
OP.No: 02. Jadhav Ashok, S/o. Thanaji, Age: 37 Years, Occ; School Asst., Employee code; 1353038, O/o. Govt. A.H.S. Kohinoor-K, Mdl; Sirpur-U, Dist. Kumrambheem Asifabad , R/o: H.No. 2-9, Nagalkonda, Mdl; Narnoor, Dist. Adilabad.
OP.No: 05. Ade Prakash, S/o. Ramchander, Age: 55 Years, Occ; School Asst., Employee code; 1346238, O/o. Govt. Ashram High school, Mankapur, Mdl; Narnoor, Dist. Adilabad, R/o: H.No. 13-5/1, Phulaji baba nagar, Old Utnoor, Utnoor , Dist. Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : ADILABAD
A.R.B.NO: 328 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant

AND

Rathod Surendhar Kumar& Others ....Opponents

TO

OP.No: 01. Rathod Surendhar Kumar, S/o. Bapu Rao, Age: 36 Years, Occ; Business, R/o: H.No. 1-155/1, Vill & Mdl; Neradigonda, Dist.Adilabad.
OP.No: 02. Athram Shankar, S/o. Manthu, Age: 54 Years, Occ; School Asst., Employee code; 1320041, O/o. Govt. Ashram High School (Girls) Kuntala, Mdl; Neradigonda, Dist. Adilabad, R/o: H.No. 1-1/1, Vill; Chincholi, Mdl; Neradigonda, Dist.Adilabad.
OP.No: 03. Godam Jothiram, S/o. Ramulu, Age: 53 Years, Occ; School Asst., Employee code; 1320091, O/o. Govt. Ashram High School (Girls) Kuntala, Mdl; Neradigonda, Dist. Adilabad, R/o: H.No. 1-32, Vill; Nagamalyal, Mdl; Neradigonda, Dist.Adilabad.
OP.No: 04. Arka Chandrashekar, S/o. Murali, Age:36 Years, Occ; SGT., Employee code; 1355325, O/o. ZPSS Marlapally complex, Mdl; Boath, Dist. Adilabad, R/o: H.No. 1-8, Vill; Rollmamda, Mdl; Neradigonda, Dist.Adilabad.
OP.No: 05. Pathloth Mothilal, S/o. Harisingh, Age: 55 Years, Occ; SGT., Employee code; 1320661, O/o. Govt. Ashram High School (Girls) Kuntala, Mdl; Neradigonda, Dist. Adilabad, R/o: H.No. 1-73B, Vill; Venkatapur, Mdl; Neradigonda, Dist.Adilabad.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **31-08-2024.** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Adilabad.

బాలల పాఠశాలలో అటెండర్‌ను నియమించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో అటెండర్‌ను నియమించాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 400 మందికిపైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారన్నారు. పాఠశాలలో అటెండర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అటెండర్ నియమించేలా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టీకానంద్, కార్తీక్, నాయకులు దుర్గం నిఖిల్ పాల్గొన్నారు.

ఉపకారవేతనాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాలయాలలో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు, ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, సంస్థలలో ఇంటర్, ఒకేషనల్, ప్రొఫెషనల్, డిగ్రీ ఆపై తరగతులు, కోర్సులు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఈ నెల 31, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు అక్టోబర్ 31లోగా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు దరఖాస్తు చేసుకొవడానికి కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు-2, నూతన ఆదాయ ధ్రువీకరణ పత్రం(రూ.లక్షలోపు), వైకల్య ధ్రువీకరణ పత్రం (వైకల్యం కనిపించినట్లు వైద్య ధ్రువీకరణ పత్రం, సదరం కనీసం 40 శాతం), బోనఫైడ్, స్టడీ ధ్రువీకరణ పత్రం జతపరిచి, ప్రయివేట్ కళాశాలలో చదివే విద్యార్థులు కళాశాల ప్రభుత్వ గుర్తింపు పత్రం జతపరచాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

21న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న చేపట్టిన చలో హైదరాబాద్ లో భాగంగా కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షుడు కృష్ణమాచారి కోరారు. జిల్లా విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న అన్ని పాఠశాలలో వంట బంద్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికుల పెద్ద ఎత్తున వచ్చి ధర్నా విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు రాంటెంకి శ్యామల, వనమాల నవీన్, బావునే బాపురావ్, పెంటక్క, భీమన్నార్ కమలాబాయి, నాగర్ వార్ పుష్ప, తానుబాయీ, సుగుణ, నాందేవ్ పాల్గొన్నారు.

రాంజీగోండ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాంజీ గోండ్ జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడిగా ఎన్నికైన నాంపల్లి శంకర్‌ను జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఆసిఫాబాద్ లయన్స్ క్లబ్, ఆదివాసీ కొలావార్ (మన్నెవార్లు) సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంజీ గోండ్‌ల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ కొలవార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య, జిల్లా అధ్యక్షుడు బాపు, రాష్ట్ర కార్యదర్శి రామస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాజు, సిర్పూర్ అధ్యక్షులు గోపాల్, ఆసిఫాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉబేద్ బిన్ యహియా(తారీక్), డైరెక్టర్లు ఆంజనేయులు, శంకర్, రాజేశ్వర్ పాల్గొన్నారు.



విషజ్వరాలు ప్రబలకుండా చర్యలు

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సీజనల్ వ్యాధుల నియంత్రణపై అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఆర్డీఓలు లోకేశ్వర్ రావు, కాశబోయిన సురేష్‌లతో కలిసి వ్యాధుల నియంత్రణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విష జ్వరాలు, సీజనాల వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జ్వరంతో బాధపడుతున్న వారికి చికిత్సలు అందించాలన్నారు. వ్యాధుల వ్యాప్తిని నియంత్రించి అదుపులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల సమయంలో రహదారుల సౌకర్యం లేక గర్భిణీలు ఇబ్బందులు పడే ప్రాంతాలను గుర్తించి వారిని ముందుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించాలన్నారు. ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రతిరోజు వారి పరిధిలోని గ్రామాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని రకాల హాస్టల్లో విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు మెనూ పాటించాలన్నారు. పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 15 వరకు ఇంటింటి సర్వే

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడానికి ఈ నెల 20 నుండి సెప్టెంబర్ 15 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. ఓటరు జాబితా తయారీపై రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లాలోని అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఆర్డీఓలు లోకేశ్వర్‌రావు, కాసబోయిన సురేష్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, ఈ నెల 20 నుండి సెప్టెంబర్ 15 వరకు ఓటరు జాబితాపై ఇంటింటా సర్వే నిర్వహించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం బీఎల్ఓ యాప్‌లో వివరాల నమోదుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో ఉపయోగించిన ఓటరు జాబితాను ఆధారం చేసుకుని సర్వేకు చర్యలు తీసుకుంటామని, ఒకే పేరు రెండుసార్లు, ఇంటి నెంబరు వరుస సంఖ్యలో ఉండే విధంగా చూస్తామని, పేరులో తప్పులు, వయసు, చిరునామా సవరణలు, మరణించిన వారి, గ్రామాలు వదిలి వెళ్ళిన వారి పేర్లను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీ చేసి తొలగించేందుకు ప్రణాళికలు చేశామన్నారు. ఓటరు జాబితాలో వివరాల నమోదుకు అవసరమైన సామాగ్రి, అధికారులు శిక్షణ అందిస్తామన్నారు. జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మధుకర్, డీఎల్పీఓ ఉమర్ హుస్సేన్ పాల్గొన్నారు.



వీసీలో సీజనల్ వ్యాధులపై మండల అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

పోడు భూముల సమస్య పరిష్కరించేలా కృషి

జిల్లాలో పోడు భూముల సమస్య పరిష్కరించేలా ప్రభుత్వ నిబంధనల మేరకు కృషి చేస్తానని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. పోడు భూములపై రాష్ట్రమంత్రులు కొండ సురేఖ, సీతక్కలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి, రెండు డివిజన్ల ఆర్డీఓలు లోకేశ్వరరావు సురేష్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోడు భూముల పట్టాకు గతంలో అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులు ఉంటే క్షేత్రస్థాయిలో అధికారుల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి కమిటీల ద్వారా సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎవరైనా అనర్హులు ఆర్ఓఎఫ్ఆర్ పట్టా పొందితే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన గిరిజనులకు న్యాయం జరిగేలా అటవీ, గిరిజన సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అటవీ శాఖ అనుమతులు రహదారుల నిర్మాణాలతో పాటు అడవుల రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దస్నాపూర్, జనకాపూర్ 3, 4 అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఆయా కేంద్రాలలో కొనసాగుతున్న నవీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రంలో సరఫరా చేసిన సరుకులు, సామాగ్రిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావ్, పంచాయితీ రాజ్ డీఈ కృష్ణ, ఎఈలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ జాబితాను విడుదల చేసినట్టు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుకారాం భట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో జాతీయ ఆరోగ్యమిషన్‌లో భాగంగా అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన అర్హత గల పోస్టుల నియామకానికి అభ్యర్థుల తాత్కాలిక మెరిట్ జాబితాను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలోని నోటీసు బోర్డుతో పాటు వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఆసిఫాబాద్.తెలంగాణ.జీఓవీ.ఇన్‌లో పొందుపరిచినట్టు తలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 19, 20 తేదీలలో సాయంత్రం 5 గంటలలోపు కార్యాలయంలో తగిన ఆధారాలతో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

విధులు బహిష్కరించిన వైద్యులు

నవతెలంగాణ-బేల

వైద్య సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలని, కోరుతూ మండల కేంద్రంలో పీహెచ్‌సీ, ఆర్ఎంపీ వైద్యుల ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టి విధులను బహిష్కరించారు. ఓపీ సేవలను 24 గంటల పాటు బహిష్కరణ చేసి కేవలం ఎమర్జెన్సీ కేసులను మాత్రమే చూశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ వైద్యులతో పాటు ప్రభుత్వ వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జిలు ధరించి, అంబేద్కర్ కూడలి నుంచి శివాజీ కూడలి వరకు ర్యాలీలో పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బందితో పాటు ఆర్ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయలేదని రాస్తారోకో



నవతెలంగాణ-బోథ్

ఎన్నికల సమయంలో రైతులకు ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడంతో మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట రైతుల ఆధ్వర్యంలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తారని చెప్పి అర్హులైన రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో డిసెంబర్ 9న తమ ఖాతాలో రైతు రుణమాఫీ జమ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు జమ చేయలేదన్నారు. రైతులను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే హక్కు లేదన్నారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఈపీఆర్ ఆన్‌లైన్ ప్రవేశపెట్టడం అభినందనీయం

నవతెలంగాణ-నస్పూర్

ఈపీఆర్ (ఎంప్లాయ్ పర్సనల్ రికార్డ్)ను సింగరేణి చైర్మన్ అండ్ డైరెక్టర్ బలరాం ఆన్‌లైన్ ప్రవేశపెట్టడం అభినందనీయమని, దీనిని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పూర్తిగా స్వాగతిస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టేం లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆన్‌లైన్ విధానం ద్వారా సింగరేణి ఉద్యోగులను సైబర్ నేరగాళ్లు మోసం చేసే అవకాశం ఉన్నందువలన ప్రతి గని, డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగులకు ఈ యాప్ గురించి పూర్తిగా అర్థమయ్యే విధంగా తెలుపాలని కోరారు. ప్రతి ఒక్క ఏరియాలో యాప్ కు సంబంధించి ఒక ప్రత్యేక అధికారిని నియమించి టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి ఉద్యోగులు సైబర్ నేరగాళ్ల ఊబిలో పడకుండా ఉంటారన్నారు.సింగరేణి యాజమాన్యం వెంటనే ఈ ప్రక్రియను ప్రవేశపెట్టాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విశ్వహిందూ పరిషత్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సిరికొండ

విశ్వహిందూ పరిషత్ మండల కమిటీని శనివారం మండల కేంద్రంలోని శివాలయంలో ఆ సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడుగా లక్కం మల్లేష్, అధ్యక్షుడుగా ఉయిక కృష్ణమూర్తి, కార్యదర్శిగా మణికంఠ, ఉపాధ్యక్షులుగా ఎగ్గిడి మల్లేష్, గెడం దత్తు, సోమ్‌నాథ్, ఉత్తమ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెంటన్న, బాలాజీ, గంగాధర్, రాజన్న, చందు పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్ల నిరసన

- 24 గంటల పాటు ఓపీ వైద్యసేవల నిలిపివేత

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కోల్‌కతాలో మహిళా వైద్యురాలిపై జరిగిన హత్యాచారాన్ని నిరసిస్తూ శనివారం కాగజ్‌నగర్‌లో వైద్యులు నిరసన ర్యాలీ చేపట్టారు. 24 గంటల పాటు ఆసుపత్రులను మూసివేసి ఓపీ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. స్థానిక రాజీవ్ చౌక్ నుండి మొదలైన మౌన నిరసన ర్యాలీ ప్రధాన మార్కెట్ గుండా సాగింది. ఈ ర్యాలీలో వైద్యుడు, స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు కూడా పాల్గొని మాట్లాడారు. కోల్‌కతాలోని ఆర్‌జి కార్ మెడికల్ కళాశాలలో మహిళా వైద్యురాలిని అతి దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను పట్టుకోవడంలో పోలీసు యంత్రాంగం దారుణంగా విఫలమైందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రులలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిందితులను వెంటనే పట్టుకొని తగిన శిక్ష విధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు ముందాడా, రమాకాంత్, కృష్ణారావు, దశరథం, కృష్ణమూర్తి, విద్యాసాగర్, హసీబ్‌ఉల్‌హక్, సాయి వివేక్, సుదీప్, హర్షవర్దన్, శ్రావణ్‌కుమార్, అజర్‌హుస్సేన్, నవ్యశ్రీ, స్రవంతి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కత్తా వైద్య విద్యార్థి కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని రిమ్స్ జూడాల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రిమ్స్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ వరకు సాగింది. బస్టాండ్ ఎదుట రాస్తారోకో చేపట్టి వైద్య విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కోల్‌కత్తా ఘటన మరవకముందే ఉత్తరాఖండ్‌లో నర్సుపై అత్యాచారం ఘటన వెలుగులోకి రావడంతో నర్సులు కూడా జూడాలతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు. అంతేకాకుండా ఐఎంఏ వైద్యులు, ప్రయివేట్ వైద్యులు, ఆర్ఎంపీలు, మెడికల్ రిప్రెజెంటివ్‌లు కూడా నిరసనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జూడా ప్రతినిధి కారుణ్య మాట్లాడుతూ కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిపై ఘటన జరిగిందని మౌనంగా ఉండకుండా ఆడబిడ్డపై జరిగినట్లు భావించి ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. ముందుగా ఆ ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించే యత్నం చేశారన్నారు. అప్పుడు వైద్యుల కారణంగా హత్యగా నమోదు చేసి సీబీఐ విచారణ చేపట్టారన్నారు. తమ డిమాండ్‌తో విచారణలో ప్రిన్సిపల్‌ను ఎంక్వైరీ చేయాలని చెప్పగా కోర్టు ఆదేశాలు ఇవ్వడం సంతోషమన్నారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్‌తో పాటు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థికి న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

అత్యవసర సేవలు బంద్

కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిపై జరిగిన ఘటనను నిరసిస్తూ ఐఎంఎ పిలుపు మేరకు 24 గంటల పాటు అత్యవసర, సాధారణ సేవలను నిలిపేశారు. శనివారం ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న నర్సింగ్‌హోం, క్లినిక్‌ను మూసి తన నిరసనను తెలిపారు. దీంతో పట్టణంలోని ఆసుపత్రులు బోసిపోయినట్లు కనిపించాయి. ఐఎంఎ నేషనల్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు నర్సింగ్ హోమ్‌లు, క్లినిక్‌లు మూసి వేశామని ఆదిలాబాద్ బ్రాంచ్ ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ తెలిపారు. వైద్యుల కోసం రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. వైద్యులకు పని చేసే చోట రక్షణ లేకపోవడం శోచనీయమన్నారు. కోల్‌కత్తాలో ఘటనకు కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



ఆదిలాబాద్‌టౌన్

ముధోల్ : కోల్‌కత్తాలో వైద్యురాలిపై లైంగికదాడి చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ముధోల్‌లో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, గ్రామీణ డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆఖరికి ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులకు ఆసుపత్రిలో రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న డాక్టర్లే లైంగిక దాడికి గురి కావడం బాధాకరమన్నారు.



కాగజ్‌నగర్‌లో నిరసన ర్యాలీలో పాల్గొన్న వైద్యులు

డాక్టర్లపైన ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే నిందితులను గుర్తించి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ నారాయణపటేల్‌కు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు సాయి సువర్ధన్, మల్లికార్జున్, రాహుల్, టీబీ నివారణ విభాగం సూపర్వైజర్ లాలయ్య, గ్రామీణ వైద్యులు చాతారాజు దుర్గాప్రసాద్, గంగాధర్, సిద్దిక్ పాల్గొన్నారు.

భైంసా : కలకత్తా ఘటనకు కారకులైన వారిని శిక్షించాలని కోరుతూ డాక్టర్లు ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం ముందు ట్రైనీ డాక్టర్ మృతి పట్ల రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఆర్డీవో, ఏఎస్పీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఆర్‌డివో కోమల్‌రెడ్డి, ఏఎస్‌పి అవినాష్‌కు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ మహిళలపై లైంగిక దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. దోషులను కఠినాతి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో డాక్టర్లకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి ప్రభుత్వం కూడా ఈ కేసును తప్పుదోవ పట్టించేల యత్నిస్తుందని ఆరోపించారు. ఎన్ని అవాంతరలు ఎదురైన సీబీఐ నింధితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వరరావు, కార్యదర్శి డాక్టర్ సూర్యకాంత్, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్

సారంగాపూర్ : కోల్‌కతాలో మహిళా వైద్యురాలి హత్య ఘటనకు నిరసనగా శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వేదవ్యాస్ మాట్లాడుతూ మహిళా వైద్యురాలిపై లైంగిక దాడి చేసి హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణమోహన్‌గౌడ్, ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మొయిన్ అలీ, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ప్రతినిధి, ఏఎన్ఎంలు, పారామెడికల్ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



భైంసా



ముధోల్



సారంగాపూర్